అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 22 ఫిబ్రవరి 2023



ట్రేడ్ లైసెన్స్ పొంది వ్యాపారాలు కొనసాగించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



మున్సిపాలిటీ నుండి ట్రేడ్ లైసెన్స్ పొందకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారందరూ సత్వరమే ట్రేడ్ లైసెన్సులు పొంది వ్యాపారాలు కొనసాగించాలని మున్సిపల్ ఇన్‌చార్జీ శానిటరీ ఇన్స్ పెక్టర్ హనుమాన్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలపై అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. అనధికారికంగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న శ్రీ రాఘవేంద్ర టైర్స్ (ఎంఆర్ఎఫ్) షోరూమ్ వ్యాపార సముదాయాన్ని సీజ్‌చేశారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, వెంకటేశ్, రవి, శ్యామ్‌ప్రసాద్, బుచ్చిరాములు పాల్గొన్నారు.

పోస్టల్ మహామేళాను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్: ఈ నెల 20 నుండి 25 వరకు గ్రామంలో నిర్వహించే పోస్టల్ మహామేళాను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని లింగాల గ్రామ సబ్బిట్యూట్ బీపీఎం చలిగంటి కవిశ్రీలేఖ అన్నారు.మండలపరిధిలోని లింగాల గ్రామంలో మంగళవారం పోస్టల్ మహామేళా గురించి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.పోస్టల్ శాఖలో ఉండే పొదుపు పథకాల్లో అధిక వడ్డీరేటు లభిస్తుందని తెలిపారు.ఈ పథకాల్లో ఆర్డీ, పొదుపు ఖాతాలు, సుకన్య సమృద్ధి యోజన, టైం డిపాజిట్, పోస్టల్ తపాలాబీమా వంటి పేదలకు ఎంతో మేలైన పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీపీఎం పుల్లయ్య, గ్రామస్తులు కేసరి శోభ, మామిడి నాగమణి, మజ్జికపు నర్సిరెడ్డి, మామిడి భిక్షం, గుండు కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోటార్లకు మీటర్లు బిగించే విషయంలో కేంద్రం, బీజేపీ దొంగాట

- బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి జగదీశ్‌రెడి ఫైర్

నవతెలంగాణ-సూర్యాపేట



అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ మోటార్లకు మీటర్లు పెట్టమని ఖరాఖండిగా చెప్పారని, రాయని లేఖను రాసినట్టుగా బీజేపీ, కేంద్ర ప్రభుత్వం దొంగాట ఆడుతున్నాయని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఫైర్ అయ్యారు.మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.అబద్దాలు ఆడే నాయకులను అడ్డం పెట్టుకుని బీజేపీ అసత్యాలు చెప్పిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము లేఖ రాసినట్టుగా దమ్ముంటే బండి సంజయ్ కేంద్ర విద్యుత్ శాఖా మంత్రితో చెప్పించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే ఎఫ్ఆర్‌బీయం పరిధిలో రూ.6 వేల కోట్ల రుణం ఎక్కువిస్తామన్న రైతుల ప్రయోజనాల దృష్ట్యా అంగీకరించలేదని తెలిపారు.కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడింది అబద్ధమైతే బీజేపీ సభ్యులు ఎందుకు సభా హక్కుల నోటీస్ ఇవ్వడంలేదని ప్రశ్నించారు. బండి సంజయ్ అజ్ఞానంతో అబద్దాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని , బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సమస్యల పై మాట్లాడని బండి సంజయ్ తెలంగాణా పై అవాక్కులు చవాక్కులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా మెడ మీద కత్తి పెట్టి దుర్మార్గంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థల పై విదేశీ బొగ్గును అంటగడుతుందని, ఇందులో మతలబు ఏంటో దేశ ప్రజలకు చెప్పాలన్నారు.దేశంలో అతి చౌకగా టన్ను బొగ్గు రూ.3600కు సింగరేణిలో దొరుకుతుండగా విదేశీ బొగ్గు అంటగట్టడం దేశ ద్రోహం కాదా అని ప్రశ్నించారు.అదానీకి లాభం చేకూర్చడం కోసమే విదేశీ బొగ్గు నిబంధన తెచ్చారని దేశ ప్రజలు ఈ విషయం అర్థం చేసుకోవాలని కోరారు. విదేశీ బొగ్గు ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను రూ.50 అమ్ముకోవచ్చని ఆర్డర్ ఇవ్వడం ప్రజలకు ద్రోహం చేయడమేనని అంతిమంగా ఆ నిబంధనతో ప్రజల పై తీవ్ర భారం పడుతుందని వెల్లడించారు. ప్రజలు నష్టపోయిన ఆదానీకి లాభం చేయాలన్నదే కేంద్ర లక్ష్యమని ఇది ద్రోహం కాక ఏమిటని ప్రశ్నించారు. తాము నిజంగా మోటార్లు మీటర్లు పెడతాం రుణాలు ఇవ్వండని లేఖ రాస్తే తెలంగాణాకు రావాల్సిన రూ.30 వేల కోట్లు ఎందుకు ఆపారో చెప్పాలని , ఈ విషయం బండి సంజయ్ పార్లమెంట్‌లో ప్రశ్నించాలని కోరారు.దేశ ప్రజలు సరైన సమయంలో బీజేపీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

బినామీలకే టెండర్లు

- ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు
- నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించలేని అ సమర్థ ఎమ్మెల్యే
- దివాలా కోరు రాజకీయాలు
- రాయగిరి గ్రామ పరిధిలో అసైన్డ్ భూములు కబ్జా
- భువనగిరి కి జీమ్మదారుగా నేను ఉంటా
- డీసీసీ అధ్యక్షులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి నియోజకవర్గం లో ప్రభుత్వ పనులను బినామీ పేర్లతో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నాణ్యత లేని కాంట్రాక్టు పనులు చేస్తున్నారని డీసీసీ అధ్యక్షులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి ఘాటుగా ఆరోపించారు.. మంగళవారం భువనగిరి రహదారి బంగ్లాలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. బినామీ టెండర్లు కాంట్రాక్టులతో భువనగిరి ని నాశనం చేస్తున్నాడన్నారు. నాసిరకం పనులు చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో 95శాతం పూర్తయిన బునాదిగాని కాల్వను ఐదు రోజులు కాల్వ వద్ద ఉంది ఫోజులు ఇచ్చిన పైళ్ల శేఖర్ రెడ్డి పూర్తి స్థాయిలో పంటలకు సాగునీటి ని అందించడంలో విఫలం చెందారని అన్నారు. భువనగిరి నియోజకవర్గ వర్గ ప్రజలకు ఇచ్చిన మ్యానిఫెస్టో హామీలను వాటి అంశాలు అటకనెక్కించి టెంకాయలు కొడుతూ కాలం గడుపుతున్నాడన్నారు. భువనగిరి బైపాస్ రోడ్డులో అండర్ పాస్ రోడ్లు లేక ప్రజల ప్రాణాలు పోతుంటే అయన జాడలేడన్నారు. మృతుల కుంటుబలను పరామర్శించాలన్నా సోయి లేదన్నారు. ట్రిబుల్ ఆర్, బస్వాపురం ప్రాజెక్టులో భూ నిర్వాసితుల గుండెలు అగుతుంటే ఎమ్మెల్యే పత్తాలేదని దుయ్యబట్టారు. పట్టణంలో ని ఖీల్లా పైకి రోప్ వే వేస్తానని టూరిజం చేస్తానన్న ఎమ్మెల్యే హామీ ఏమైందన్నారు. భువనగిరి పెద్ద చెరువు నుండి ఎస్ఎల్ఎన్ఎస్ వరకు, బ్రహ్మంగారి గుడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంట్రాక్టర్ పని ఎక్కువకు తన బినామీ పెరు మీద బిటీ రోడ్డు పనులు తెచ్చుకున్నారని విమర్శించారు. చిన్న నీటిపారుదల పనులు బునాధిగాని, పిల్లయిపల్లి,ధర్మారెడ్డి కాల్వ లు ఎప్పటికి పూర్తి చేస్తరని ప్రశ్నించారు. గతంలో ప్రజల మనిషులు రావినారయణరెడ్డి, కోండ లక్ష్మణ్ బాపూజీ, మాధవరెడ్డి, ఎన్నికై భువనగిరి చరిత్రను నిలబెట్టరన్నారు. రెండు సార్లు ఎన్నికల్లో గెలిచి ప్రజలకు అండగాలేని దగుల్బచి రాజకీయం చేయొద్దని ఘాటుగా విమర్శించారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రా.. జనంలో తెల్చకుందామన్నారు. భువనగిరి పట్టణంలో రెండేళ్ల కిందట దీపావళి పండుగ ఉందని మూడు రోజుల రోడ్డు వైడింగ్ పనుపి నిలిపివేయాలని పట్టణ, గ్రామల ప్రజలు, వ్యాపారులు బతిమిలాడిన నియంతల వ్యవహరిచిన ఎమ్మెల్యేకు ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్తారన్నారు. ఈ మధ్యన పీకే, బోకే సర్వేల పేరుతో కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు మైండ్ గేమ్ లు ఆడుతున్నారని తన విషయంలో ఆడొద్దని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను అయోమయం చేయడానికి తాను పార్టీ మరుతున్నానని చౌకబారు రాజకీయలు మానుకోవాలన్నారు. వ్యక్తి నిజాయితీని శంకించవద్దన్నారు. సొంత పార్టీ ఎంపికీ మోసం చేసిన వెన్నుపోటు పొడిచిన చరిత్ర పైళ్ల శేఖర్ రెడ్డి దని తీవ్రంగా విమర్శించారు . రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో సత్తా చాటుతుందన్నారు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రతిపక్షం ప్రభుత్వాన్ని నిలదీయాలంటే సంవత్సరాల్ని గుర్తు చేశారు. భువనగిరి నియోజకవర్గ పట్టణానికి జిమేదారిగా ఉంటానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, పిసిసి సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, కోట పెద్ద స్వామి, మాదాసు గోవర్ధన్, అందే నరేశ్ పాల్గొన్నారు.

వెంటాడుతున్న కోవర్టుల గుబులు

- జీర్ణించుకోలేకపోతున్న పలువురు నేతలు
- ద్వితీయ శ్రేణి నాయకులపై అనుమానాలు,
- అధికార పార్టీలోకి కొనసాగుతున్న వలసల పరంపర

నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన పార్టీలలో కోవర్టుల భయం వెంటాడుతుంది.ఎన్నికలకు పది నెలల గడువు ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు ఎత్తుకు పై ఎత్తు వ్యూహ రచనలు వంటి కార్యక్రమాలతో బిజీబిజీగా ఉన్నారు.అయితే కోవర్టుల గుబులుతో బహిరంగంగా ఎలాంటి నిర్ణయం తీసుకునే పరిస్థితి కనిపించడం లేదు.అన్ని ప్రధాన పార్టీలలో కోవర్టుల సంఖ్య పెరుగుతుండడంతో నేతలు ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి.ఈ క్రమంలోనే నమ్మకమైన వారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారు.విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాత్రం ఆపరేషన్ ఆకర్ష్ తో దూకుడు పెంచడంతో నియోజకవర్గంలో వేగంగా రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి.ప్రధానంగా నామినేటెడ్ పదవులు,అభివృద్ధి పనుల ఆశ చూపుతూ ముఖ్య నేతలకు గాలం వేస్తున్నారు. ప్రధానంగా ఎన్నికలలో ఎత్తుకు పై ఎత్తు వేయడం గెలిచేందుకు రకరకాల వ్యూహాలు రచించడం పరిపాటి.. కానీ కోవర్టుల గుబులుతో ప్రధాన పార్టీలు నిర్ణయాలు తీసుకునే పరిస్థితి కనిపించడం లేదు. ప్రత్యర్థి పార్టీలను దెబ్బ తీసేందుకు అధికార పార్టీ వేస్తున్న ఎత్తుగడలు వారికి అంతుచిక్కడం లేదు. ఇప్పటికే మంత్రి క్షేత్రస్థాయిలో వలసలను ప్రోత్సహిస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తదితర నాయకులతో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచులను బీఆర్ఎస్‌లో చేర్చుకున్న విషయం తెలిసిందే.మరికొంత మంది ముఖ్యనేతలపై ఆ పార్టీ దృష్టి సారించింది.కార్యకర్తల మనోభావాలు ఎలా ఉన్నప్పటికీ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపడమే తరువాయి కారెక్కిస్తున్నారు.ముందస్తు ఎన్నికల ప్రచార నేపథ్యంలో ప్రధాన పార్టీలలో 'టెన్షన్' నెలకొంది.కాగా అధికార పార్టీ మాత్రం ఆపరేషన్ ఆకర్ష్ పేరిట వ్యూహాలకు మరింత పదును పెడుతుంది.గెలుపునకు అవసరమైన్న అస్త్రాలన్నింటిని ప్రత్యర్థి పార్టీలపై విసిరేందుకు మంత్రి సిద్ధం కావడంతో కాంగ్రెస్, బీజేపీ కంగు తింటున్నాయి.కోవర్టులు ఉన్నారు జాగ్రత్త అంటూ నేతలు ఒకరినొకరు హెచ్చరించుకోవాల్సిన పరిస్థితి ఆయా పార్టీలలో నెలకొంది. నిన్న మొన్నటి వరకు తమ వెన్నంటి ఉంటూ 'జై' కొట్టిన నేతలు నేడు పార్టీ కోసం 'నై' అంటుండడంతో పలువురు ద్వితీయ శ్రేణి నేతల 'కోవర్టిజం' పై వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ కౌన్సిలర్లపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించింది.తాజాగా దీనిని మరింతగా స్పీడప్ చేశారు.కౌన్సిలర్లతో పాటు పట్టణ, మండల స్థాయి నాయకులను అధికార పార్టీ లోకి చేర్చుకునేందుకు అధికార పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గంలో నిత్యం చేరికలు ఉండేలా బీఆర్ఎస్ నాయకులు ప్లాన్ చేస్తున్నారు. కాగా పట్టణ, మండల,గ్రామాలలో తమ వెంట ఉన్న నేతల్లో ఎవరు ఎప్పుడు అధికార పార్టీలోకి దూకుతారో... ఎవరు ఏ 'కోవర్టు' గా పని చేస్తున్నారో తెలియక కాంగ్రెస్, బీజేపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు.అన్ని ప్రధాన పార్టీలలో కోవర్టుల సంఖ్య పెరిగిపోవడంతో ఆయా ముఖ్య నేతలు ఆచీతూచీ అడుగులు వేస్తున్నారు.ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ అంతర్గత వ్యవహారాలు స్పీడ్‌గా అధికార పార్టీకి తెలుస్తుండడంతో ఆ పార్టీ ముఖ్య నేతల్లో 'కోవర్టు'ల భయం పట్టుకుంది.ఎక్కడ నోరు జారిన సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతుండడంతో నలుగురి ముందు మాట్లాడేందుకు ప్రతిపక్షాలకు చెందిన ముఖ్య నాయకులు జంకుతున్నారు.రాబోయే ఎన్నికల్లో అమలు చేయబోయే ఎత్తుగడల గురించి నమ్మకమైన వారి వద్ద మాత్రమే చర్చిస్తున్నారు. ఒకవేళ అనుమానం వస్తే వారిని పక్కన పెట్టి రహస్య మంతనాలు జరుపుతున్నారు.ఇది ఇలా ఉండగా కాంగ్రెస్,బీజేపీల నుండి చేరిన వారిలో ఒకరిద్దరు మంత్రి వెంటే ఉంటూ కోవర్టులు గా పని చేస్తున్నారనే విమర్శలు నెలకొన్నాయి.ఇక్కడ జరుగుతున్న పార్టీ అంతర్గత వ్యవహారాలను తమ అధినేతలకు చేరవేస్తున్నారనే ప్రచారం నెలకొంది.ముున్ముందు ఈ కోవర్టుల సెగ ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో వేచిచూడాల్సిందే.

గొప్ప విప్లవ కిరీటం భగత్ సింగ్

నవతెలంగాణ- నల్గొండ



అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప విప్లవ కేరటం భగత్ సింగ్ అని ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హషీం ఎంవిఎన్ కేంద్రం ఎక్సిటివ్ కార్యదర్శి పి.నర్సిరెడ్డి అన్నారు. రెడ్ బుక్ డే సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రంలో భారత విప్లవ కేరటం భగత్ సింగ్ పుస్తకాలను విద్యార్థులచే చదివించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 23ఏండ్ల వయసు లోనే భారత దేశం నుండి బ్రిటిష్ వారిని వెళ్ళగొటడం కోసం ఉరికోయ్యలకు ఉయ్యాల లు ఊగిన వ్యక్తి మన భారత విప్లవ కేరటం భగత్ సింగ్ అన్నారు. గల్లి స్థాయి లో కూడా త్యాగం చేయని వాళ్ళని ఢిల్లి స్థాయి లో ప్రచారం చేస్తున్నాయి అని తెలిపారు. ఈ పాలక ప్రభుత్వాలు ఈ దేశంకోసం తన జీవితాన్ని తృణప్రాయంగా పెట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన యోధుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. ఈభగత్ సింగ్ స్పూర్తి తో యువతీ యువకులు మన దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతి యువకులను మోసం చేస్తున్న పరిస్థితులు గమనించాలని అన్నారు. భగత్ సింగ్ లాంటి త్యాగలను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు . భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని పేర్కొన్నారు. దేశంలో జరుగుతున్న అవినీతి ఆక్రమాల కు వ్యతిరేకంగా యువతి యువకులు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ సైదులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా గౌతమ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి ఎన్నికయ్యారు.ఇటీవల జరిగిన ఆ సంఘం జిల్లా సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేస్తామన్నారు .కార్మికులను ఐక్యపరిచి సంఘాల బలోపేతంకు పాటుపడ తామన్నారు.హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఆయన ఎన్నిక పట్ల సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి, రవినాయక్, నాయకులు భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, గుణగంటి రాంచంద్రు, పరుశరాములు, పాపిరెడ్డి, రామారావు, కరిమున్నిసా, కోడిరెక్క మల్లయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.


మత్స్య సహకార సంఘం ఏకగ్రీవం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని జాన్‌పహాడ్ గ్రామపంచాయతీలో సర్పంచ్ కూరపాటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మధు అధ్యక్షతన మత్స్య సహకార సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తురక మైసయ్య, ఉపాధ్యక్షులుగా పిట్టల చంద్రయ్య, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, డైరెక్టర్లుగా నర్సింహారావు, బొమ్మకంటి సైదయ్య, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు పిట్టల సైదులు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా ఎస్.కె.బడేసాబ్, పి.ఆనందం వ్యవహరించారు.తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

దేవాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ

నవతెలంగాణ-మునగాల



రేపాల స్వయంభు శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం దేవాలయాన్ని ఆర్డీఓ కిషోర్‌కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.రేపాల గ్రామం లో అత్యంత వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఆటంకా లు లేకుండా చూడాలని సూచించారు. మంచినీరు విద్యుత్ సప్లై ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మంచి నీటి ఇబ్బందులను తీర్చేందుకు బోర్లు ఏర్పాటు చేస్తామన్నారు.దేవాలయ చైర్మెన్ పొనుగోటి రంగా మాట్లాడుతూ మార్చి 2నుంచి 10వరకు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునగాల ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాధారెడ్డి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి తుమ్మల వెంకటచలపతి, గ్రామ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ రమణవీరారెడ్డి, మొగిలిచర్ల సత్యనారాయణ, కుంటిగొర్ల కృష్ణమూర్తి, గవిని పెద్ద లక్ష్మీనర్సింహం, పందిరి పుల్లారెడ్డి, చిట్యాల నర్సిరెడ్డి, బెజవాడ సీతారాములు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- లిస్వస్తి వచనంతో ఉత్సవాలకు శ్రీకారం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయ.ఉదయం 10 గంటలకు ఆలయంలో నిత్య ఆరాధన అనంతరం విశ్వక్సేన ఆరాధన స్వస్తి వచనం,రక్షాబంధనం చేపట్టిఅర్చకులు ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఆలయంలో పంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం యజ్ఞచార్యుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, అర్చకులు ఉత్సవాలను చేపట్టారు.

విశ్వక్సేనరాధన ప్రత్యేకత

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ఉత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగాలని లోకాలకు శుభాలు కలగాలని వేదమంత్రాలతో ఈ ఆరాధన నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు.

స్వస్తి వచనం ప్రత్యేకత

లోకమంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని స్వస్తి వచన మంత్రాలతో భగవానున్ని వేడుకోవడమే స్వస్తి వచనం అని అర్చకులు నివారించారు.

రక్షాబంధనం ప్రత్యేకత

ఉత్సవాల్లో రక్షాబంధనం వేడుక ఎంతో విశేషమైనదని అర్చకులు తెలిపారు ఉత్సవాలతోపాటు మూలవర్లకు ఆగమశాస్త్ర నిత్య రక్షాబంధన నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం మత్స్య గ్రహణంఅంకురార్పణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నరసింహామూర్తి,ఈవో ఎన్ గీతా ,ఉప కార్య నిర్వహణ అధికారి డి భాస్కర్ శర్మ ,సహాయ కార్య నిర్వహణ అధికారి గజ్వేల్ రఘు ,సూపరింటెంట్ ముద్దసాని నరేష్ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం మంచిగా పెట్టడం లేదు సార్

- అర్థాకలితో అవస్థలు పడుతున్నామని రోడ్డెక్కిన విద్యార్థులు
- ప్రభుత్వ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించిన అధికారులు

నవతెలంగాణ- మునుగోడు



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రభుత్వ మెనూ ప్రకారం అందించకుండా ఏజెన్సీ నిర్వాహకులు తమ ఇస్టానుసారంగా నీళ్ల చారు, ఒక్క ముద్దకు సరిపోని కూరతో కడుపునిండా మధ్యాహ్న భోజనం చెయ్యకుండా అర్థాకలితో అవస్థలు పడుతున్నామని మంగళవారం మండలకేంద్రంలో విద్యార్థులు రోడ్డెక్కారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాల్సి ఉండగా నెలలో ఒక్కసారి కూడా గుడ్డు పెట్టకపోవడంతో పాటు ప్రతిరోజు చేసే కూర కొద్దిగంత చేసి ఆ కూరని పాఠశాల విద్యార్థుల మొత్తం కు వచ్చే విధంగా సర్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , తహసీల్దార్ కృష్ణారెడ్డి , ఎంపీఓ సుమలత , మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు . విద్యార్థుల సమస్యలను విన్న అధికారులు ప్రజాప్రతినిధులు మధ్యాహ్న భోజనం చేసి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు . ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి కానీ తమ ఇష్టానుసారంగా మధ్యాహ్న భోజనం పెట్టడం ఏంటని ప్రశ్నించారు . ఇలాంటి సంఘటన పునరుద్ధమైతే సహించేది లేదని హెచ్చరించారు .

మాకు బిల్లులు రావడం లేదు మానేసుకుంటాం సార్..

'నెలలు తరబడి అప్పు తెచ్చి పెట్టినం. ప్రతినెలా రావాల్సిన బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. మాకు వచ్చే బిల్లులు ఇస్తే మేము మానేసుకుంటాం' అని మధ్యాహ్నాం భోజనం చేసే నిర్వాహకులు అధికారులకు తమ ఆవేదన వెలిబుచ్చారు.

సేవాలాల్ సూచించిన మార్గాన్ని ఆచరించాలి

- శాసనమండలి చైర్మెన్ సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గాన్ని ప్రతి బంజారాలు ఆచరించాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సేవలాల్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి తో కలిసి పాల్గొని మాట్లాడారు. అహింస,మద్యపానానికి దూరంగా ఉండడం, సామూహికంగా కలిసి జీవించడం సేవాలాల్ ఆశయమన్నారు.సేవాలాల్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తండాలను గ్రామపంచా యతీలుగా చేయడంతో పాటు గిరిజన జనాభా ప్రకారం 10 శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు.సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి సగం నిధులు తానే ఇస్తానని ఎమ్మెల్యే భాస్కర్‌రావు హామీ ఇచ్చారు.ముందుగా ఎంపీడీవో ఆఫీస్ నుంచి బంజారా భవన్ వరకు ర్యాలీ నిర్వహించి మహా భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు.ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్ మాట్లాడుతూ బంజారాలను ఏకతాటిపై తెచ్చిన ఘనత సేవలాల్ కే దక్కిందన్నారు కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయమారెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌నాయక్, ఎంపీపీలు భగవాన్‌నాయక్,నందిని రవితేజ, బాలాజీనాయక్,జెడ్పీటీసీ లలిత హాతిరాంనాయక్, చిట్టి బాబునాయక్,బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, పాచునాయక్,భాస్కర్‌నాయక్, తిరుపతినాయక్, రవినాయక్, భాషానాయక్, వినోద్‌నాయక్, బిక్కు నాయక్, మక్లానాయక్, భీమ్లానాయక్, భూపతి, కోటినాయక్, సైదానాయక్, హరినాయక్, సీతారాంనాయక్, కిషోర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం మార్పు కోసం కృషిచేయాలి

- భారత విప్లవ కెరటం భగత్ సింగ్ పుస్తకం ఆవిష్కరణ
- మహాత్మ గాంధీ. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణప్రియ



నార్కట్ పల్లి :విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో చదువుకుంటూనే సమాజం మార్పు కోసం కృషి కృషిచేయాల ని మహాత్మ గాంధీ. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణప్రియ పిలుపునిచ్చారు. మంగళవారం రెడ్ బుక్ డే సందర్భంగా మహాత్మ గాంధీ యూనివర్సిటీలో భారత విప్లవ కెరటం భగత్ సింగ్ పుస్తకాన్ని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణప్రియ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ఈ సమాజాన్ని తమ చదు వులతో పాటు అధ్యయ నం చేసి సమాజంలోని అసమా నతలను రూపుమా పాలన్నారు. భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశ స్వాత ంత్ర్యం కోసం చిరునవ్వుతో ఉరికంభం ఎక్కాడన్నారు. అలాంటి భగత్ సింగ్ జీవి తాన్ని విద్యార్థులు పూర్తిగా అధ్యయనం చేసి ఆయన బాటలో నడవాలన్నారు. అదే విధంగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు సమాజంలో జరిగే అన్యాయంపై పోరాటం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహాత్మ గాంధీ యూనివర్సిటీ నాయకులు సంకి తిరుపతి బోయినీ అశోక్ కొరివి శ్రీకాంత్ అయోధ్య జగదీష్ హరిదాస్ నికిత భవాని లక్ష్మీ ప్రసన్న విజయలక్ష్మి దీపిక ఇందు సంధ్య యువరాజ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
మంగళవారం 22 ఫిబ్రవరి 2023



ఆడ పిల్లలను రక్షిద్దాం -చదివిద్దాం

నవతెలంగాణ-పెద్దవూర



నేటి సమాజంలో బాలికలను రక్షిద్దాం..చదివనిద్దామని చలకుర్తి సెక్టార్ సూపర్‌వైజర్ గౌసియభేగం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కుంకుడుచెట్టుతండా గ్రామ అంగన్వాడీ కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుంకుడుచెట్టుతండా సర్పంచ్ సలహాదారులు రమావత్ చందు,ఉపసర్పంచ్ యల్లయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్‌రావు,టీచర్ ఉమా, అంగన్‌వాడీ టీచర్లు శారద,వరమ్మ,నారాయణమ్మ, తల్లిదండ్రులు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్కరోజుబాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా కిరణ్, జాయింట్ కలెక్టర్‌గా భరత్, విద్యాధికారిగా శివ, ఎంఈఓగా నగేష్, కార్తిక్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జార్జ్ ఉపాధ్యాలు సైదానాయక్,జసిక, రేణుక,ఉమామహేశ్వరి, శ్యామ్‌బాబు, నారాయణరెడ్డి,సహదేవి, శాంత, విద్యార్థులతల్లిదండ్రులు తదితరులులు పాల్గొన్నారు.

గిరిజన మహాసభలను జయప్రదం చేయాలి

- **జనరల్ బాడీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జులకంటి**

నవతెలంగాణ-మిర్యాలగూడ

మార్చి ఒకటి, రెండు, మూడు తేదీలలో మిర్యాలగూడలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలలో జయప్రదం చేయాలని మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నియోజక వర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ ఒకటో తేదీన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అంతకుముందు హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రవీంద్ర భారతి వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మధ్యాహ్నం రెండు గంటలకు రవీంద్ర భారతి గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగుతుందని, దీనికి మాజీ ఎంపీ ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్, మాజీ ఎంపీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,



మాజీ ఎంపీ, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ మీడియం బాబురావు, మాజీ

ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.ధర్మానాయక్, ఆర్.శ్రీరామ్‌నాయక్‌తో పాటు జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.మార్చి 2 3 తేదీలలో ప్రతినిధుల మహాసభ ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని, దీనికి రాష్ట్ర నలు మూలాల నుండి సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, ఆహ్వాన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డబ్బికార్‌మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముడావత్ రవినాయక్, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, సత్యనారాయణరావు, పరుశరాములు, గాదె పద్మ, తిరుపతి రామ్మూర్తి, ఆయూబ్, రొంది శ్రీనివాస్, రామారావు, అరుణ, యేసు, ఊర్మిల, కరిమున్నిసా, బాబు నాయక్, సైదానాయక్, జగన్‌నాయక్ పిల్లుట్ల సైదులు, రమేశ్, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



మొక్కల పెంపకం లో నిర్లక్ష్యం చేయొద్దు

నవతెలంగాణ కేతపల్లి

మొక్కల పెంపకం విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. కేతేపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ,కేతేపల్లిలో ఏర్పాటు చేసిన నర్సరీ నీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 50%మొక్కలను మాత్రమే పెంచుతున్నారని చెప్పారు. మొక్కల పెంపకం లక్ష్యాలకు అనుగుణంగా 100% చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీకి వంద మందికి పైగా ఉపాధి పనులు కల్పించాల్సిందిగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎం పి పి పెరుమళ్ళ శేఖర్ , గుడివాడ సర్పంచ్ శ్రవణ్ ,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఏపీవో సురేందర్ ఎంపీవో ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలి



- **ఎమ్మెల్యే చిరుమర్తి**

నవతెలంగాణ- చిట్యాల టౌన్

మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని బీఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్లో దాన్ ఫౌన డేషన్, కలంజీయ సమాఖ్య, వయలగ రైతు సమాఖ్య సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే లింగయ్య, మాజీ ఐఏఎస్ కొల్లేటి ప్రభాకర్ ,గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. చిట్యాల పట్టణం లో సమాఖ్య భవనానికి రూ.20 లక్షలు నిధులు ఇస్తామన్నారు. అనంతరం బ్యాంకుల ద్వారా రుణాలను పొందిన పలు సంఘాలకు చెక్కులను అందజేశారు. అనంతరం దాన్ ఫౌండేషన్ రీజినల్ కోఆర్డినేటర్ ఈశ్వర్ మాట్లాడుతూ చిట్యాల మండలంలో 11 గ్రామాల్లో 8 క్లస్టర్లలో 186 సంఘాలు 2266 మందితో ఫౌండేషన్ పని చేస్తున్నదన్నారు. ఇప్పటివరకు సభ్యులందరూ కలిసి రెండు కోట్ల 70 లక్షల పొదుపు 20 లక్షల ప్రత్యేక పొదుపులు 75 లక్షల సొంత నిధులు సేకరించినట్టు చెప్పారు. అనంతరం కెనరా బ్యాంకు మేనేజర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిట్యాల కెనరా బ్యాంకులో రుణాలు తీసుకొని సక్రమంగా చెల్లించిన వారికి తిరిగి ప్రోత్సాహకాలతో కూడిన రుణాలను మళ్లీ ఇస్తామని తక్కువ వడ్డీరేట్ల తో రుణాల కోసం బ్యాంకులో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, నాబార్డు డిఎం వినయ్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్ నాయుడు, డాన్ ఫౌండేషన్ మధురై ప్రోగ్రామ్ లీడర్ శివ నందన్, రీజనల్ కోఆర్డినేటర్ ఈశ్వర్, కెనరా బ్యాంక్ మేనేజర్ వరుణ్ కుమార్, ఎపిజివిబి మేనేజర్ లక్ష్మణరావు, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, మెండే సైదులు పొన్నం లక్ష్మయ్య, యాకారీ నరేందర్, దాన్ ఫౌండేషన్ సభ్యులు డి బాబు ఏ. గోపాల్ ఆర్. రేణుక యాదమ్మ అనసూయ శోభ ఉష రాధిక మాధవి శంకర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- **మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం**

నవతెలంగాణ -కట్టంగూర్



ఫిబ్రవరి 21బీ యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హై స్కూల్ స్టంటర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ,ఎంపీటీసీ-2 మాద యాదగిరి, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, సర్పంచ్‌లు చెనిగొని సతీష్, అయితగోని నారాయణ, పులిగిల్ల ఆంజనేయులు, సుంకరబోయిన వెంకన్న, నాయకులు పెద్ది యాదగిరి, నంద్యాల వెంకటరెడ్డి, గడుసు సుధీర్ రెడ్డి, బెజవాడ సైదులు, మిట్టపల్లి శివ, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గోశిక అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు

- **నల్గొండ మున్సిపల్ చైర్మెన్‌మందడి సైదిరెడ్డి**

నవతెలంగాణ- నల్లగొండ



అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పక్కగా వస్తాయని మునిసిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని ఆర్జాలబావిలో 13,14,15,16,17 వార్డులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు.దీనిలో భాగంగా డబుల్ బెడ్ రూం ల నిర్మాణ ప్రక్రియ పూర్తి చేశారన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దరఖాస్తులను ఈనెల 26 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తామన్నారు . దరఖాస్తు దారులు దరఖాస్తులు ఇచ్చే క్రమంలో ఆందోళన చెందోదని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్ రెడ్డి, నాయకులు దోనాల నాగార్జున్ రెడ్డి, మెండు చంద్ర శేఖర్ రెడ్డి, గోపు జలందర్ రెడ్డి, అన్వర్, ఆర్పీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బోధనేతర కార్యక్రమాలకు పాల్పడే కళాశాలలపై కఠిన చర్యలు

- **రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు**

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

బోధనేతర కార్యక్రమాలకు పాల్పడే కళాశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు హెచ్చరించారు. మంగళవారం కళాశాలల ఆకస్మిక సందర్శనలో భాగంగా రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ అంజిరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ మిర్యాల రమేష్ లతో సూర్యాపేట పట్టణంలోని వివిధ కళాశాలలను సందర్శించారు. సందర్శనలో భాగంగా ఎస్వీ కళాశాల, ఆర్కే ఎల్కే కళాశాల, సిద్ధార్థ, వి సి కళాశాల, శ్రీకర్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ తదితర కళాశాలలను సందర్శించి వాటి పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాళ్లకు తగిన సూచనలు చేస్తూ బోధనేతర కార్యక్రమాలకు పాల్పడే కళాశాలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రతి కళాశాల విద్యా ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు. త్వరలోనే మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలను సందర్శించబోతున్నట్లు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

నవతెలంగాణ- చిట్యాల



డబల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటుగాఇండ్ల స్థలాలు, ఇండ్ల స్థలం ఉన్న వారికి ఆర్థిక సహాయం అందివ్వడానికి కూడా పేదల నుండి దరఖాస్తులు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనం లో మంగళవారం జరిగిన ఆ పార్టీ మండల కమిటీల సంయుక్త సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల పట్టణంతో పాటు మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నిర్మాణం పనులు పూర్తి చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం పేద ప్రజలచే దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. ఎన్నో రోజులుగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లతో పాటుగా నేరడ, చిన్నకాపర్తి, ఉరుమడ్ల, తాళ్ళవెల్లంల గ్రామాలలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూములను పేదలకు ఇండ్ల స్థలాలకోసం పంపిణీ చేయాలని కోరారు. లేని పక్షంలో రాజకీయాలకు అతీతంగా పేదలను సమీకరించి పోరాట కార్యక్రమాలను రూపొందించనున్నటు హెచ్చరించారు. శీలా రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, నెలికంటి నర్సింహ, కల్లూరి కుమార స్వామి, లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పంది నరేష్, నాతి వెంకట్రామయ్య, జోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వివాహిత మృతి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



వివాహిత ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమై వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలోని అజ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల కొట్టాల గడ్డతండాలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది.గుడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అజ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల కొట్టాలగడ్డ తండాకు చెందిన ఇరిగి చెన్నయ్య -అలివేలు దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు .రోజువారీ పనుల్లో భాగంగా మంగళవారం తమ పిల్లల బట్టలు శుభ్రపరచి ఆరబెట్టే క్రమంలో ఇంట్లోకి సరఫరా అయ్యే విద్యు వైరు తెగి బట్టలు అరబెట్టే వైరు(దండేం)పై పడటం గమనించని అలివేలు(35) తీగను తాకడంతో విద్యుద్ఘాతమై చనిపోయింది.మృతురాలికి భర్త, కూమార్తె , ఇద్దరు కుమారులు ఉన్నారు.గుడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి,మృతదేహాన్ని పంచనామా నిమిత్తమం దేవర కొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతురాలి భర్త ఇరిగి చెన్నయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించా

హాలియా: మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించాలని తెలంగాణ రాష్ట్ర విద్య శిక్షణా సంస్థ అకాడమిక్ మానిటరింగ్ పరిశీలకులు, ప్రముఖ సాహితీవేత్త మాదగాని శంకరయ్య అన్నారు.మంగళవారం మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాతృభాష క్షుణ్ణంగా అభ్యసించిన వాళ్లు ఏ భాషపై అయినా అధికారం సాధించగలరన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబిరెడ్డి వేమారెడ్డి అధ్యక్షతన జరిగిన విద్యార్థుల ప్రసంగాలు పద్యాలు ఆకట్టుకున్నాయి. తెలుగు ఉపాధ్యాయులు సాగర్ల సత్తయ్య సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, ఎండి.పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్‌ఎం దాసా వెంకన్న మాట్లాడారు.అమ్మ భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించి దేశ భాషలందు తెలుగు లెస్స అన్న నానుడి నిజం చేయాలన్నారు.ఈసందర్భంగా ప్రముఖ వర్ధమాన కవయిత్రి ఓరువాల సరితా నరేష్‌ను,పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు శ్రీ తీగల మల్లికార్జున్‌ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య,పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావు,గౌతమ్ ,తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్డ్యా సునీత, గారపాటి శ్యామలాదేవి పాల్గొన్నారు.

అమ్మ భాష అందరూ ఆదరించాలి



- **జెడ్పీచైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి**

నవతెలంగాణ -నల్లగొండ

పరభాషలో మోజులోపడి మాతృభాషను మరువరాదని, అమ్మభాష తెలుగును అందరు ఆదిరించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన పోటో ఎగ్జిబిషన్‌ను జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేట తెలుగు భాషను ఎన్నటికి మరువరాదన్నారు. నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో మాతృభాష మనుగడ ప్రశార్థకమైందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రాథమిక విద్యా మాతృ భాషలోనే జరగాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చర్మెన్ మందడి సైదిరెడ్డి, జిల్లా విద్యాధికారి బిక్షపతి, జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, కవులు, రచయితలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ



మహిళలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలానికి చెందిన 27 మందికి రూ.27 లక్షల కల్యాణలక్ష్మీ చెక్కులను,చీరలను, లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ పేదంటి ఆడపడుచులకు వరంలాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు సమితి మండలఅధ్యక్షుడు కేశాని లింగారెడ్డి, యుగంధర్‌రెడ్డి, రమావత్ దస్రునాయక్, బద్రు,రాములు,శ్రీను, బొడ్డుపల్లి కృష్ణ ,శివ ,తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ



సంక్షేమహాస్టల్లో విద్యార్థులకు మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు.మంగళవారం ఈ విషమయై ఆ సంఘం దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు రావడం లేదని అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం అక్టోబర్ నుంచి ఇప్పటివరకు సుమారు నాలుగు ఐదు నెలల నుంచి హాస్టల్ విద్యార్థులకు మిస్ బిల్లులు రాకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందడం లేదన్నారు.వసతిగృహాలు నడుపుతున్న హెచ్‌డబ్ల్యూఓలు అప్పుల పాలై అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు .వడ్డీలకు తెచ్చిపెట్టి దిక్కుతోచని పరిస్థితుల్లో హెచ్ డబ్ల్యు లు ఉన్నారని ,ఎప్పుడు వస్తాయో తెలియకపోవడంతో మెస్‌చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, సంక్షేమ వసతిగృహాలు ఉండే విద్యార్థులకు మిస్ చార్జీలు విడుదల చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు సుభాన్, ఖాదర్ ,గణేష్, ఉదయ్ ,రాజు ,అతిరం, వేణు, రాజు,తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత
నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బొజ్జ లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాణాల సుదర్శన్‌రెడ్డి తన సతీమణి సావిత్రమ్మ జ్ఞాపకార్థం 50 కేజీల బియ్యాన్ని ఆర్థికసాయంగా అంద జేశారు. ఈ సందర్భంగా మృతురాలు చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కార్యదర్శి భక్తుల నాగమల్లు, సీనియర్ నాయకులు పంతా వెంకన్న,బత్తుల వెంకటనర్సు, కూసు వెంకన్న, పెద్దింటి మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.





అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

బుధవారం 22 ఫిబ్రవరి 2023

డ్రయినేజీ నిర్మాణస్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్
నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు పద్మశాలి కాలనీలో నూతనంగా నిర్మించనున్న డ్రయినేజీ నిర్మాణ స్థలాన్ని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, కమిషనర్ దండు శ్రీనివాస్ పరిశీలించారు. డ్రయినేజీ నిర్మాణం కోసం కొలతలు వేశారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ ఖదీర్, వర్క్ఇన్‌స్పెక్టర్, స్థానికులు పాల్గొన్నారు.





నిలువునా ఎండిపోతున్న పంట పొలాలు

- గుదిబండగా మారిన వారబందీవిధానం
- కన్నీరుమున్నీరవుతున్న చివరి ఆయకట్టు రైతులు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని నాగార్జునసాగర్ 10నెంబర్ కెనాల్, చివరి ఆయకట్టు పంట పొలాలు నిట్ట నిలువునా ఎండిపోతున్నాయి.నాగార్జునసాగర్‌లో పుష్కలంగా నీరున్నా పొలాలు ఎండుతున్నాయని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.నీటి వృథాను అరికట్టడంలో భాగంగా అధికారులు తీసుకున్న వారబందీ నిర్ణయం తమ పాలిట శాపంలా మారిందని వాపోతున్నారు.తీరా నోటి కాడికి వచ్చిన వరిపొలాలు నీరందక ఎండిపోతున్నాయి.చెర్వుతండా, జాన్‌పహాడ్, శూన్యపహాడ్, దేవ్లాతండా తదితర గ్రామాలకు నీటిఎద్దడి ఏర్పడిందని, దీన్ని అధికారులు నివారించాలని కోరుతున్నారు. వాతావరణంలో ఎండలు పెరగడంతో వారబందీకి వెసులుబాటు ఇచ్చి, ప్రభుత్వం తమ పొలాలను కాపాడాలని కోరుతున్నారు.ఎన్నెస్పీ అధికారులు క్షేత్ర స్థాయిలో తమ పొలాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.మేజర్ కెనాల్ నుండి చివరి భూములకు నీటిని నడిపించడంలో సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తున్నారని వాపోతున్నారు.ఇప్పటికైనా నీటి ప్రవాహాన్ని పెంచి, వారబందీని తీసివేసి తమ పంట పొలాలని కాపాడాలని కోరుతున్నారు.



భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటాలు సాగించాలి
నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

దేశంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భగత్‌సింగ్‌స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో రెడ్ బుక్ డే సందర్భంగా 'భారత విప్లవ కెరటం భగత్ సింగ్'అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ చేసిన పోరాట త్యాగం నేటి యువతకు ఆదర్శమన్నారు.నేటి పాలకులు కార్మిక,కర్షక, కూలీలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారన్నారు.మతోన్మాదంతో భాష, వేషంపై దాడి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,మండల కార్యదర్శులు పోషణబోయిన హుస్సేన్, సుందర మౌళేశ్వర్‌రెడ్డి, తుమ్మ కొమ్మయోనా, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, మాజీ సర్పంచ్ చింతకుంట్ల వీరయ్య,మీగడ రాములు,మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వీరమల్లు, ఎలకసోమయ్య, పాశం వెంకట్ నారాయణ, పాశంవీరబాబు,శీలం వెంకన్న, సాంబయ్యయ, సైదులు, మాధవరావు, ఆవుల సైదులు, మదూరి నర్సింహాచారి, షేక్‌అహ్మద్, నెట్టెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన గీత కార్మికులందరికీ సభ్యత్వం ఇవ్వాలి
నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

అర్హులైన గీత కార్మికులందరికీ సభ్యత్వం ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని ఏపూర్ గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘంలో కొత్తగా తాటిచెట్లు ఎక్కుతున్న దాదాపు 200 మంది గీత కార్మికులకు ఆ సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై కుమారస్వామి తాటిటాకింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిచెట్లు ఎక్కుతున్న గీత కార్మికులందరికీ సభ్యత్వం గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ కార్డు ద్వారానే కార్మికులకు ప్రభుత్వ సంక్షేమపథకాలు వర్తిస్తాయని తెలిపారు.50 ఏండ్లు నిండిన ప్రతిగీత కార్మికునికి వృద్ధాప్య పింఛన్ వస్తుందన్నారు.ప్రమాదశావత్తు తాటి చెట్టుపై నుండి పడి గాయపడిన మృతి చెందిన సభ్యత్వాలు ఉంటేనే సంక్షేమపథకాలు అందుతాయన్నారు.ఎక్సైజ్ ఎస్సై కుమారస్వామి మాట్లాడుతూ గీతవృత్తి చాలా ప్రమాదకరమైనదన్నారు.జాగ్రత్తతో తాటిచెట్లు ఎక్కాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జమీందర్, నజీర్, నర్మద, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నోముల వెంకన్న, గ్రామ సొసైటీ అధ్యక్షుడు బుడిగ లింగయ్య, కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సాగుదారులందరికీ పోడు భూముల హక్కు పత్రాలివ్వాలి
నవతెలంగాణ-పాలకవీడు

పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులందరికి హక్కు పత్రాలు అందించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి అనంతప్రకాష్ డిమాండ్ చేశారు.మండలంలోని చెర్వుతండా గ్రామంలో సీపీఐ(ఎం) శాఖ సమావేశం బానోత్ పాండు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 9 తండాల నుండి 2506 మంది గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంటే, అందులో 1331 మంది మాత్రమే అర్హులు ఉన్నారని తహసీల్దార్ తమ నివేదికలో పేర్కొన్నారని తెలిపారు.కానీ వివిధ నిబంధనలను ప్రభుత్వం సాకుగా చూపిస్తూ కేవలం 46 మంది గిరిజనులకే హక్కు పత్రాలు ఇస్తామనడం ఏంటని ప్రశ్నించారు.2005 కంటే ముందు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులతో పాటు, ఆ తర్వాత కూడా పోడు భూములను సాగు చేసు



కుంటున్న గిరిజన రైతులందరికీ పట్టాలివ్వాలని కోరారు. వామపక్ష పార్టీలు, గిరిజనులు,ఆదివాసీల పోరాట ఫలితంగా 2006లో అటవీ హక్కుల చట్టం వచ్చిందన్నారు.దానిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నదని విమర్శించారు.ఈ సమావేశంలో మండల నాయకులు బాణావతి రాజు, తరికొండ వెంకటేశ్వర్లు, ఆర్లపూడి వీరభద్రం, శాఖ కార్యదర్శి బానోత్‌పాండు, బాణావత్ హర్ష, జ్యోతి పాల్గొన్నారు.

సైనికులుగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశాన్ని కాపాడడం తమ వంతు బాధ్యతగా విధులు నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఈ సైనికులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు దేశ ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక క్యాంప్ ఆఫీస్ దగ్గర గల మార్కెట్ యార్డ్ నందు సోల్జర్స్ యూత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉద్యోగం పొందిన ఉమ్మడి జిల్లాకు చెందిన 43 మంది అగ్ని వీర్ సోల్జర్లకు వారి తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోల్జర్స్ ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందిన 225 మంది యువకులలో ఉమ్మడి జిల్లాకు చెందిన 43 మంది ఎంపికైనందుకు ఎంతో గర్వంగా ఉందని మంత్రి అన్నారు.మన ప్రాంతం నుండి దేశ సరిహద్దులలో పహారా కాస్తు విదేశీ శక్తుల నుండి మన దేశాన్ని కాపాడడానికి ఈ అగ్ని వీరులు రాబోయే తరంలో చాలామంది యువతి యువకులకు మార్గదర్శకులు అవుతారని మంత్రి పేర్కొన్నారు. రానున్న రోజులలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని తన పూర్తి సహకారం అందిస్తానని మంత్రి హామీ



ఇచ్చారు.సూర్యాపేట చెందిన కల్నల్ సంతోష్ బాబు అమరుడై యువతకు ఆదర్శంగా నిలిచాడని మంత్రి కొనియాడారు. కల్నల్ సంతోష్ బాబు స్ఫూర్తితో యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆర్మీ ర్యాలీని సూర్యాపేటలో నిర్వహించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు . సూర్యాపేటలో జరిగిన ఆర్మీ ర్యాలీ విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగానికి , ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కర్నల్ సంతోష్ బాబు ఆశయాలతో యువత ముందుకు సాగాలని వారు కోరారు. ఉమ్మడి జిల్లా నుండి అగ్నివీర్ సోల్జర్లుగా వెళుతున్న 43 మంది సోల్జర్లను వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యువతను ప్రోత్సహించడానికి ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించడానికి అన్ని వసతులు ఏర్పాటు చేసిన మంత్రికి ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్,కన్నల్ డాక్టర్ శ్రీనివాసరావు, డైరెక్టర్ సుమన్,రాజేష్, కన్నల్ సంతోష్‌బాబు తండ్రి బిక్కుమల్ల ఉపేందర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ సైనికులు, డీఆర్‌ఓ రాజేంద్రకుమార్, డీఎస్పీ నాగభూషణం,ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యజిల్లాగా సూర్యాపేట



నవతెలంగాణ-సూర్యాపేట

మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట ఆరోగ్య జిల్లాగా మారిందని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.మంగళవారం స్థానిక గండూరి జానకమ్మ ఉచిత వాటర్ ప్లాంట్ వద్ద నిర్వహించిన ఉచిత కెవెస్ వై ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మంత్రి క్రుషితో జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజ్, జనరల్ ఆస్పత్రి, బీఎస్సీ నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేయడంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వైద్య చికిత్సల కోసం సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి వస్తున్నారని పేర్కొన్నారు.మంత్రి పేద ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో వైద్యులు, సిబ్బంది రోగులకు చేసిన సేవలు మరువలేనివన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్, ఆయుష్మాన్ భారత్ - ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ప్రజా పంపిణీ కార్డు, ఆధార్ కార్డు కలిగిన పట్టణ ప్రజలు ఆపరేటర్ ల సహాయంతో ఉచితంగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల వెంకట్‌రెడ్డి, సయ్యద్ సలీం, అడ్వకేట్ గుడిపూడి వెంకటేశ్వర రావు,చంద్రశేఖర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ట్రెజరర్ రాచకొండ శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, బెజగం ఫణి, వుల్లి రామాచారి, ఇస్మాయిల్, ఆరోగ్యమిత్ర రమణ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు జగదీశ్, సీఎస్‌సీ భూతరాజు మధు, ప్రతాప్, కుక్కడపు సాలయ్య, భిక్షం,సందీప్, కల్యాణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో 'కంటివెలుగు'కార్యక్రమం
నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కోర్టులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి ,న్యాయ సాధికారిత సేవా సంస్థ చైర్మెన్ గౌతమ్ ప్రసాద్ ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో కండ్లు చాలా ముఖ్యమైనవన్నారు. కోర్టులో పనిచేసే న్యాయవాదులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని కంటిపరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన జిల్లా న్యాయ సేవ సంస్థకు, డీఎంహెచ్‌ఓ కోటాచలంకు, వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.డీఎంహెచ్‌ఓ కోటాచలం మాట్లాడుతూ నిత్యం పనివత్తిడిలో వుండే న్యాయవాదుల కోసం జిల్లా కోర్టులో కంటి వెలుగు వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో 1,35,000ల మందికి కంటి పరిక్షలు నిర్వహించగా 31 వేల మందికి దగ్గర చూపు కంటి అద్దాలు ఇచ్చారన్నారు.15000ల మందికి దూరపు చూపు కళ్ల జోళ్లకు గాను 1674 మందికి అందజేసినట్లు చెప్పారు.



85 వేల మంది ప్రజలకు ఎటువంటి చూపువ దోషం లేదన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవా సంస్థ సెక్రెటరీ శ్రావణి, ఏడీఎం ప్రశాంతి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోండ్రాల అశోక్, సెక్రెటరీ సోమేశ్వర్, సీనియర్ న్యాయవాది వసంత సత్యనారాయణ పిళ్లై, శశిధర్, డాక్టర్ హరిప్రసాద్, సూపర్ వైజర్ జానకమ్మ, ఏఎన్ ఎన్ లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

కోనోకార్పస్ చెట్లను తొలగించాలి
నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలని సీపీఐ జిల్లా నాయకులు ధూళిపాళ ధనుం జయనాయుడు కోరారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఈ విషయమై మున్సిపల్ కమిష నర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.కోనోకార్పస్ చెట్ల వల్ల మనుషులతో పాటు పశుపక్ష్యాదులకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం పొంచి ఉంద న్నారు.ఇటీవల కాలంలో వేప చెట్లు కూడా ఎండిపోవడానికి కారణం ఈ చెట్ల నుండి వచ్చే విషపు గాలి అన్న అనుమానం కలుగుతుందన్నారు.ఈ చెట్లపై కనీసం పక్షులు కూడా వాలవన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యం, మండలకార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణకార్యదర్శి రెడ్డి, ఎస్‌కె.ఖరీముల్లా, ముక్కపాటి శంకర్, సంతోష్, ఇంజమూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని తొండ,మామిడాల రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత దశలో పంటల పరిస్థితి, పంటలకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలియజేశారు.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం గురించి తెలిపారు.ఈ పథకానికి మండలంలో469 మంది ఈకేవీఐసీ చేసుకోలేదన్నారు.వారంతా వెంటనే ఈకేవైసీ చేసుకోవాలన్నారు.ఇంకా 208 మంది రైతులు అకౌంట్‌కు ఆధార్‌ను లింక్ చేసుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటరెడ్డి, శ్రీను,సర్పంచ్ బెడిద కర్నాకర్, రైతులు పోతరాజు వెంకటయ్య,దుపాటి యాదయ్య, శ్రీశైలం, ఇస్లావత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రెడ్‌బుక్ డే
నవతెలంగాణ-నేరేడుచర్ల

పట్టణంలోని అరిబండిభవన్‌లో మంగళవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడారు.ప్రతిఏడాది ఫిబ్రవరి 21న రాష్ట్రంలోని ప్రతి సీపీఐ(ఎం) శాఖలో రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నేరేడుచర్ల పట్టణకమిటీ ఆధ్వర్యంలో 'భారత విప్లవపోరాటం భగత్‌సింగ్' పుస్తకాన్ని చదివామన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ చేసిన పోరాటం, ఆయన విప్లవస్ఫూర్తి, పట్టుదల నేటి యువతకు స్ఫూర్తిని స్తుందన్నారు.ఆయన తన 23వ ఏటా బ్రిటీష్ 1931 మార్చి 23న ఉరితీయడం జరిగిందన్నారు. నేటి ప్రస్తుత రాజకీయాల్లో ఆయన విప్లవస్ఫూర్తిని దేశప్రజలకు తెలియ జేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, సట్టు శ్రీను, పాతూరి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ వెంకన్న, బొల్లెపల్లి శ్రీను, సట్టు కోటయ్య, గుర్రం ఏసు తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహనా సదస్సు
నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండలపరిధిలోని బాలెంల రైతు వేదికలో ఆయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.జిల్లా వ్యవసాయ అధికారి డి. రామారావునాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.శ్రీధర్ రైతులకు ఆయిల్‌ఫామ్ తోటలు వేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ నమ్మకమైన నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌ఫామ్‌పై దృష్టి సారించాల్సిందిగా కోరారు. జిల్లాలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నాయని, మంచి సారవంతమైన ఎర్ర, ఇసుక నేలలు ఉన్నాయన్నారు.. ఆయిల్ పామ్ పంట ఒకసారి వేసుకుంటే 25 నుంచి 30 ఏళ్ల పాటు ప్రతి నెల దిగుబడిని ఇచ్చేటువంటి పంట, నమ్మకమైన బై బ్యాక్ ఉన్నటువంటి పంట, ఎకరానికి 57 చెట్లు నాటుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా, ఉద్యాన అధికారి కన్న జగన్, ఆరెగూడెం సర్పంచ్ స్వాతి రాఘవరెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ వెన్న దేవేందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అయేషా, రైతులు పాల్గొన్నారు.

సోమప్పహుండీ ఆదాయం రూ.3,67,337
నవతెలంగాణ-నేరేడుచర్ల

బృగు మాలిక సోమప్ప సోమేశ్వర స్వామి దేవస్థానం సోమవారం బూరుగులతండా గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా హుండీ ఆదాయం మొత్తంరూ.3,67,337 వచ్చిందని ఆలయ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక లక్షా 32 వేలా552,లడ్డూ, పులిహోర ద్వారా రూ.75000, కొబ్బరికాయల ద్వారా రూ.85 వేలు, టికెట్ల ద్వారా రూ.74775 వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పరిశీలకులు రమేశ్, ఆలయ అధికారి కొంకపాక మృత్యుంజయ శాస్త్రి,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ధర్మకర్తలు పెండం సైదులు, లక్ష్మీనారాయణ, పురాణ వీరప్ప ఆలయ పూజారి ఇరుగంటి శ్రీనివాస్, వెంకట్రావు, చంద్రయ్య, వస్కుల సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, వార్డుసభుక్యులు పాల్వాయి వెంకటయ్య, కొత్త లక్ష్మణ్, కందిబండ శ్రీనివాస్, గజ్జల కోటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాసరావు, నీలా రామ్మూర్తి,మాలోతునాగు, అనిల్‌రవి, వినోదు,నాగేశ్వరరావు,విక్రం,సోములు, సీతయ్య పాల్గొన్నారు.



సమీక్షా సమావేశానికి ప్రజాప్రతినిధులు డుమ్మా

ఆత్మకూరుఎస్ :వేసవి తాగునీటి సమస్య పరిష్కరించేందుకుగానుసబంధిత శాఖలతో సమావేశం నిర్వహించేందుకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో హాజరు కావాల్సిన ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టారు.30 గ్రామ పంచాయతీలు 15 మంది ఎంపీటీసీలకు గాను ఎంపీపీమర్ల స్వర్ణ లత చంద్రారెడ్డి తో పాటు ఒక్క కోటపాడు ఎంపీటీసీ మాత్రమే హాజరయ్యారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రజాప్రతితులు ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రజాప్రతినిదులే హాజరు కాకపోవడం విశేషం ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఈ ఈ మిషన్ భగీరథ పాపారావు, ఈ ఈ మిషన్ భగీరథ గ్రిడ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి నట్టల మందుల పంపిణీ
నవతెలంగాణ-మునగాల

మండలం లోని వివిధ గ్రామాల్లో బుధవారం నుంచి మేకలు గొర్రెలకు నట్టల మందులు పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి పశువైద్యాధికారి రవికుమార్ మంగవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 28 వరకు మూగ జీవాలకు ఉచితంగా నట్టల మందులను తాపిస్తామని చేస్తామని చెప్పారు. గొర్రె కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

23న సీఐటీయూ జిల్లాస్థాయి విస్తృత సమావేశం
నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని శాంతినగర్‌లోని విజయకాలనీలో ఈనెల 23న సీఐటీయూ జిల్లాస్థాయి విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ హాజరవుతున్నారని తెలిపారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ డాకోజు రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. వైద్య ఖర్చుల కోసం మంగళవారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలుగౌడ్ ఆధ్వర్యంలో రమేశ్‌కు రూ.26,500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ చంద్రశేఖర్, చింతల గణేశ్, కందగట్ల కృష్ణ, కత్తుల ప్రవీణ్, చుక్క స్వామి, గంగాపురం కాటంరాజుగౌడ్, వనం రుషి, తమ్మికొండ నవీన్‌కుమార్, శివ, పరమేశ్, మధు, శంకర్ పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ -భువనగిరి

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల బీచ్ మొహల్లా భువనగిరిలో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోరం ఆఫ్ ఫిజికల్ టీచర్స్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ మంగళవారం నిర్వహించారు. 27 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టెస్టులో రాష్ట్రస్థాయికి రాజపేట 8వ తరగతి విద్యార్థి సంజయ్ కుమాం,ఎం నారాయణపూర్ 9వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ ఎంపికయ్యారు. జిల్లా అధ్యక్షులు. బుస్సా రమేష్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ పరిపాలన అధికారి శ్రీ ప్రశాంత్ రెడ్డి , సెక్టోరియల్ ఆఫీసర్లు శ్రీనివాస్ మరియు జోసెఫ్, ఎసిజిఇ కృష్ణా రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రాజశేఖర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ . హరినాథ్ రెడ్డి ,డిఎస్ఓ భరణి ,తదితరులు పాల్గొన్నారు.



అఖండ జ్యోతి ఊరేగింపును ప్రారంభించిన కలెక్టర్,డీసీపీ

నవతెలంగాణ - భువనగిరి

శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి 29వ అఖండ జ్యోతి రథయాత్ర భువనగిరి పాత వివేరా హోటల్ నుంచి వీడ్కోలు పలికేందుకు కలెక్టర్ ప్రమేలా సత్పతి, డీసీపీ రాజేష్ చంద్ర అఖండ జ్యోతి చైర్మెన్‌సద్ది వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు చేసి రథయాత్ర ను ప్రారంభించారు. ఏసీపీ వెంకట్ రెడ్డి సిడబ్ల్యూ సి చైర్ పర్సన్ బండారు జయశ్రీ, టిఎన్జీఓ నాయకులు ఉపేందర్ రెడ్డి, సద్దీ రాఘవేందర్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు జ్ఞాన ప్రకాష్ రెడ్డి కరిపె నర్సింగ్ రావు పలుగుల ఆగేశ్వరరావు చెన్న లక్ష్మణ్, దిడ్డి బాలాజీ ,బాలరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ - భువనగిరి

వరంగల్‌లో యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ పై బీఆర్ఎస్ గుండాల దాడిని ఖండిస్తూ కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణకేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మునిసిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్స్ ఈరపాక నరసింహ, కైరంకొండ వెంకటేష్ పడిగెల రేణుకా ప్రదీప్, ఎండి నాజిమా సలావుద్దీన్, నక్కల ఆదినారాయణ, మాదాసు గోవర్ధన్, బెండే శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అభివృద్ధి చేయాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అభివృద్ధి చేయాలని కోరుతూ జెడ్పీఫ్లోర్‌డీడర్ కుడుదుల నగేశ్ మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు నర్సింలు , కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్దన్ అన్నారు .మంగళవారం మండలంలోని మందనపల్లి గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనరల్ కౌన్సిల్ కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం శ్రీహరి జెండా ఆవిష్కరించారు .ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ దేశ సంపాదనంతా ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్లకు దోచిపెడుతున్నాడన్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఒకవైపు రైతుల్ని ఆత్మహత్యలకు ఉసుగోల్పుతూ మరోవైపు మోటార్లకు మీటర్లను అమర్చుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో చిరబోయిన రాజయ్య, బె జాడి కుమార్ ,సుంచు యాకూబ్ ,సుదర్శన్ ,బాబు, స్వామి, అంజయ్య, ఉమా, మాధవి ,శశిరేఖ, సత్తెమ్మ ,పద్మ ,యాదగిరి ,బాబు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర ముగిసేలోగా జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ -భూధాన్‌పోచంపల్లి



లేబర్ కోడ్స్ రద్దు కనీస వేతనం మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు స్పెషల్ స్టేటస్.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర ముగిసే లోగా ముఖ్యమంత్రి సమస్యలను పరిష్కరించాలని జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లికి చేరుకుంది. పాదయాత్ర బందానికి గ్రామపంచాయతీ వర్కర్లు ఘనస్వాగతం పలికారు. అనంతరం చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు 610 మండలాలు 12600 గ్రామపంచాయతీలు సుమారు 46వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు వారికి కనీస వేతనాలు లేక వారి బతుకులు దుర్భర పరిస్థితిలో ఉన్నాయన్నారు. ధనిక రాష్ట్రంలో ఎమ్మెల్యే ముఖ్యమంత్రి జీతాలు పెంచుకోవచ్చు కానీ గ్రామాలలో పనిచేసే కార్మికుల జీతాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఉదయం లేచినప్పటి నుండి సాయంత్రం వరకు గ్రామాలను శుభ్రం చేసే కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు కార్మికుల వెంట ఉంటామన్నారు. ప్రభుత్వ మెడలు వంచి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామన్నారు.నాలుగు నియోజకవర్గాలు 12 మండలాలలో యాదాద్రి భువనగిరి జిల్లా లో ఆరు రోజులపాటు రెండు నియోజకవర్గాల్లో ఏడు మండలాలు సుమారు 40 గ్రామాలలో 200 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగిందన్నారు. గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహించే కార్మికులను 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒకరిని నియమించారని 12 ఏండ్లలో జనాభా పెరిగినవారికి తగ్గట్టుగా కార్మికులను పెంచలేదని విమర్శించారు. తెలంగాణలో మల్టీ పర్పస్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల కారోబార్ పరిస్థితి దీనంగా మారిందన్నారు. ఆయా రంగాల్లో పదోన్నతులు, గ్రేడింగ్‌లు ఉన్నట్లుగానే గ్రామపంచాయతీలోని పునర్ధరించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ ,ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలన్నారు. పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5,50,000 ఆర్థిక సాయం ప్రభుత్వం వెంటనే అందించాలి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర ముగిసేలోగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సీఐటీయూ, జీపీ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) సీనియర్‌నాయకులు గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల నిత్యం కష్టపడి పనిచేస్తున్న ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పిల్లలకు సరియైన పౌష్టికాహారం అందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు నూతన లేబర్ కోడెలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ ఎంప్లాయిస్, అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పైల గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వినోద్ కుమార్, మహేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, సభ్యులు వంగూరి రాములు వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు , సీపీఐ(ఎం) పాచరేలే పగిల లింగారెడ్డి, మంచాల మధు, అందేలా జ్యోతి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పట్టణ బస్టాండ్‌ను యథావిధిగా కొనసాగించాలి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

పట్టణంలో ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ను యదాతథంగా కొనసాగించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండును ఆధారంగా వందలాది కుటుంబాలు వచ్చే భక్తులకు సౌకర్యాలు, వసతులు కల్పిస్తూ ఉపాధి పొందుతున్నారన్నారు. పట్టణ ప్రజల కోసం భక్తుల సౌకర్యం కోసం ఆనాటి ప్రభుత్వం స్వామివారి ముఖద్వారానికి ఎదురుగా పట్టణంలో బస్టాండ్ ను ఏర్పాటు చేశారని అన్నారు. గుండం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ తో సంబంధం లేకుండానే పట్టణంలోని బస్టాండ్ యధావిధిగా కొనసాగించి వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రతి బస్ సర్వీసులను ఇక్కడ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నరసింహులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,సింగిల్ విండో వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు మంద శంకర్, నాయకులు బబ్బురి పోశెట్టి,బబ్బురి శ్రీధర్, బీజేపీ



నాయకులు బెలిద అశోక్, కాంగ్రెస్ నాయకులు కలకుంట్ల శేఖర్, మహిళా సమైక్య నాయకురాలు బండి జంగమ్మ, దీకొండ జోగయ్య, పేరబోయిన మహేందర్, బండి అనిల్, బొజ్జ సాంబెష్, మున్సిపల్ కౌన్సిలర్ దండ బోయిన అనిల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, గుండ్లపల్లి శ్రీరామ్, , మిట్ట నర్సింగ్,ఆటో యూనియన్ నాయకులు జీ దేవేందర్, ఎస్ కే మన్సూర్ పాషా, మొగులయ్య, గుండు నరసింహ, బిట్టు హరీష్ వెంకటేష్,రాజు, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఖిల్లాను సందర్శించిన ఇజ్రాయిల్ దేశస్తులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఇజ్రాయిల్ దేశానికి చెందిన 30 మందికి పైగా పర్యాటకులు ప్రొఫెసర్ ఇగాల్ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి ఖిల్లాను సందర్శించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని చారిత్రాత్మక పర్యాటక ప్రాంతాల పర్యటనకోసం వచ్చామని తెలిపారు.భువనగిరి ఖిల్లా గైడర్ వినోద్ , ప్రొఫెసర్ ఇగోల్ లను అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

నర్సాపురంలో కంటి వెలుగు

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని నర్సాపురం గ్రామం పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్ సర్పంచ్ నాగిర్తి. గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేస్తామని చెప్పారు



ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్ స్థానిక ఎంపీటీసీ మౌనిక నగేష్, రామ్ రెడ్డి, కర్ణాకర్ ,నాగిర్తి జనార్ధన్ రెడ్డి దేశాయిరెడ్డి, ఎమ్మా భాస్కర్, బొంగోని ఉప్పలయ్య ,పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

గోలనుకొండలో కంటి వెలుగు

ఆలేరురూరల్: ఆలేరు మండలం లోని గోలనుకొండ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమ డాక్టర్ నవీన్ కుమార్ మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా 101 మందికి పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్ర ఇంకా రెండు రోజులు ఉంటుందని అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్ ,ఏఎన్ఎం కవిత రెడ్డి ,అనుజ, ఆశ వర్కర్లు సువర్ణ ,షీలా గ్రామ పంచాయత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- ఆలేరురూరల్ .

మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన పేదవ్యక్తి గ్యాదపాక ఎల్లయ్య కుమార్తె పెండ్లికోసం టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మంగళవారం ఆర్థిక సాయం అందజేసి, 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శంకరయ్య, గణేష్, బిక్షపతి ,జైలాక్, ఆంజనేయులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో పెరిగిన మతోన్మాదాడులు

నవతెలంగాణ- ఆలేరు రూరల్

దేశంలో రాష్ట్రంలో మతోన్మాదం ముంచుకొస్తోందని, ఆర్ఎస్ఎస్, బీజేపీ శక్తులు దాడులకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ పేరున దోపిడీ జరుగుతుందన్నారు. దోపిడి వ్యవస్థ పోవాలని ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజల పక్కన ఉండి కొట్లాడేది ఎర్రజెండా పార్టీ అని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూములు బంజర భూములు దేవాదాయ భూములు పోరంబోకు భూములు ప్రభుత్వం ఎంక్వైరీ చేసి పేదలకు సాగుభూములు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రాజారెడ్డి ,శ్రీనివాస్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఇసుక లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మినిస్టర్ క్వాటర్స్‌లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ని జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ ఆధ్వర్యంలో లారీ ఓనర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి, వంట్టేరు మాధవ్ రెడ్డి,ఆలేరు ఇసుక లారీ అధ్యక్షులు పత్తి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ ఆలేటి అజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, చక్రిపురం అధ్యక్షులు భగవంత్ రెడ్డి, సిద్ధారెడ్డి, చందు, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ పంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -తుర్కపల్లి



ఆయిల్ ఫామ్ పంటలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక ఆదాయం పొందవచ్చునని ఆయిల్ ఫామ్ మండల ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక కోరారు.మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో రైతులతో ఆయిల్ ఫాం పంటలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ చట్టం 1993 ద్వారా రైతు ప్రయోజనాల పరిరక్షణ కలదని, ఆయిల్ ఫామ్ పంట మొక్క నాటిన నుండి నాలుగు సంవత్సరాల తర్వాత పంట మొదలై 25 సంవత్సరాల దాకా ప్రతి సంవత్సరం ఏడాది పొడుగునా ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను పండించే రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఎకౌంటు జిరాక్స్ ,పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, రెండు పాస్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని ఫీల్డ్ ఆఫీసర్ని సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, ఏఈఓ ఉమారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభ్యత్వ భీమ చెక్కు అందజేత

నవతెలంగాణ- వలిగొండ రూరల్

హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో లోతుకుంట గ్రామానికి చెందిన తోటకూర మహేష్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాట్ తో మరణించడం జరిగింది. వీరికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును భువనగిరిఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తోటకూర మమతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్‌సుర్కంటి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కూనపూరి కవిత, వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, లోతుకుంట గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి ఐలయ్య, నారి మల్లేశం, ధనంజయ,శివరాత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ నాయకుడిని కాదు ప్రజా సేవకుడిని

- కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య

నవతెలంగాణ -తుర్కపల్లి

రాజకీయ నాయకుడిని కాదు, ప్రజా సేవకుడిని అని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మోతీరం తండాలో ఆయన చేపట్టిన రెండవ రోజు హాత్ సే హాత్ పాదయాత్ర పల్లె పహాడ్,గొల్ల గూడెం,రామోజీనాయక్ తండా,ధర్మారం గ్రామాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బీర్ల అయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడప కు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు.పల్లె పహాడ్ గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ చేసిన మోసాలను ప్రజలకు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా హింస, మత ద్వేషంతో బీజేపీ దేశాన్ని చీల్చుతుంటే భారతావనిని ఐక్యం చేయాలానే సంకల్పంతో భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 135రోజులు, 14రాష్ట్రాలు, 4088కిలోమీటర్లు పాదయాత్రతో, ప్రేమ,శాంతి, జాతి ఐక్యత అనే నినాదంతో సాగిన రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారన్నారు. దీనికి కొనసాగింపుగా ఏఐసీసీ పిలుపు మేరకు ఆలేరు నియోజకవర్గంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర చేపట్టినమని తెలిపారు. కేసీఆర్ రైతు రుణమాఫీ చేయకపోవడంతో అప్పుల్లో అన్నదాతలు ఉన్నారని తెలిపారు.దళితులకు సీఎం, మూడెకరాల భూమి ఇస్తామని,10.లక్షల దళిత బంధు పేరుతో కేసీఆర్ మోసం చేసారన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పినా హామీ మర్చిపోయారన్నారు. ,ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రశ్నించారు.ప్రజలందరీని ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల అధ్యక్షుడు దానవత్ శంకర్ నాయక్ ,జిల్లా నాయకులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఎలు గల రాజయ్య ,ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు మోహన్ బాబు నాయక్, ప్రతిభ రాజేష్ నాయక్, సర్పంచ్‌లు, మండల నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగుల స్వయం ఉపాధి రుణాల యూనిట్ల సంఖ్యను పెంచాలి

- ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాశ్, ఉపేందర్

నవతెలంగాణ - భువనగిరి

వికలాంగుల స్వయం ఉపాధి రుణాల యూనిట్ల సంఖ్యను పెంచాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురుపంగ ప్రకాశ్, వనం ఉపేందర్ కోరారు. ఆ సంఘం ఆవిర్భావ వారోత్సవాల ప్రారంభ సూచికగా మంగళవారం జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఎన్పిఆర్డీ సంఘం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. వికలాంగులకు ప్రస్తుతం అందిస్తున్న స్వయం ఉపాధి రుణాలు జిల్లాకు 26 యూనిట్లను మాత్రమే కేటాయించారని , ప్రతి మండలానికి 20 చొప్పున జిల్లా మొత్తంలో 340 యూనిట్లకు పెంచాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలితా, జిల్లా నాయకులు కేతావత్ మురళి, కొండాపురం మనోహర్, యాదగిరి, గోపి, బానోత్ వెంకటేష్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం పథకాలు దేశానికి ఆదర్శం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ- భూధాన్‌పోచంపల్లి

రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో భీమనపల్లి రైతు వేదిక కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి గొప్ప వరం లాంటిదన్నారు. గతంలో పెళ్లిళ్ల చేయాలంటే పేదవాళ్ళు ఎంతో ఇబ్బంది పడేవారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కల్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకొచ్చి పేదలకు ఎంతో ధైర్యాన్ని నింపారని తెలిపారు. పైళ్ల ఫౌండేషన్ ద్వారా నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల కృష్ణ రెడ్డి , జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి ,వైస్ ఎంపీపీ పాకవేంకటేష్ యాదవ్ ,సింగల్ విండో చైర్మన్ భూపాల్ రెడ్డి ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

27న వాహనం వేలం పాట

నవతెలంగాణ- ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ ప్రొఫెషన్ ఆధ్వర్యంలో ఆలేరు కార్యాలయం ఆవరణలో ఈనెల 27న కేసులో స్వాధీనం చేసుకున్న టాటా ఇండికా వాహనం వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ కే.నవీన్ కుమార్ ,ఆలేర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి. దీపిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వాహనం ధరలో 50 శాతం ఆలేరు ఎక్సైజ్ కార్యాలయం నందు డిపాజిట్ చేయాలని కోరారు. వాహనం కొనని యెడల డిపాజిట్ సొమ్ము తిరిగి వాపస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.



మల్లన్న గుట్టను ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తాం

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని నిదాన్ పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఉన్న మల్లన్న గుట్టను ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం తెల్లవారుజామున బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన అగ్నిగుండాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న గుట్టపై సువిశాలమైన ప్రదేశం ఉందని, ఎంతో ఆలహరకరమైన ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక కేంద్రం ఉండాలన్నదే తన సంకల్పమని ఇందుకోసం ఇప్పటికీ తన సొంత నిధులు 10 లక్షల రూపాయల వరకు వెచ్చించానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాడు లక్ష్మీనరసింహ, కేతేపల్లి పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

పిల్లలమర్రి శివాలయాల్లో అగ్నిగుండాలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్ :

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున ఎరకేశ్వర స్వామి దేవాలయం ఎదుట భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ముందుగా ఉత్సవ విగ్రహాలను వీధుల్లో ఊరేగింపు చేశారు. ఓం నమశ్శివాయ అనే నామస్మరణంతో,భక్తి శ్రద్ధలతో ఎంతో మంది భక్తులు అగ్నిగుండాల్లో నడిచారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ జెరిపోతుల బిక్షం , డైరెక్టర్లు షేక్ జానిమియ, చెరుకుపల్లి ఉపేందర్, చెరుకుపల్లి భవనీ, చింత శోభ, మండలి నాగయ్య, నట్టు సాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

• ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కోరారు.మంగళవారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలోని ఆర్‌సీయం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ కంటికి సంబంధించిన అన్ని పరీక్షలు చేయడంతో పాటు దగ్గరిచూపు, దూరం చూపు ఉన్నవారికి కావల్సిన కళ్లజోళ్లను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్‌ను నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముడెంగోపిరెడ్డి, సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి, నాయకులు, కడియం వెంకటరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



హరితహారంలో నాటిన మొక్కలు రక్షించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ రక్షించుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఉపాధిహామీచట్టంలో భాగంగా చేపట్టిన పనులను ఎంపీపీ పరిశీలించారు. అనంతరం సత్రం నుండి శివాలయం వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న మొక్కలకు కంపను ఏర్పాటుచేసే పనిలో వికలాంగుల గ్రూపులో ఉన్న 38మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ శైలజ, టీఏస్ అరుణ, ఎఫ్ఏఎస్ నాగలక్ష్మీ, మొగలాబీ పాల్గొన్నారు.

సత్తా చాటిన క్రీడాకారిణులు

• శ్రీలక్ష్మీ,సంజనను అభినందించిన గ్రామస్తులు

• ఆర్థికసాయం ఎదురుచూపు

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన ఏలుగూరి శ్రీలక్ష్మీ, గాదె సంజన మహిళా కబడ్డీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తాచాటారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పన్నా జిల్లాలో చత్రశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన జాతీయస్థాయి కబడ్డీపోటీలకు, తెలంగాణ రాష్ట్రం నుండి రామయ్య డిఫెన్స్ అకాడమీ నుండి ఐదుగురు కరీంనగర్ ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ నుండి మహిళాజట్టును పోటీలకు ఇద్దర్ని పంపించారు. ఈ అకాడమీల నుండి పాల్గొన్న మహిళ జట్టు మొదటి బహుమతి కైవసం చేసుకున్నట్టు ఆకాడమీ డైరెక్టర్లు లెంకల మహిపాల్‌రెడ్డి, రామయ్య, కోచ్ గాదే వేణుగోపాల్ తెలిపారు.ఈ జట్టులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇరువుర్ని త్రివేణి డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న శ్రీలక్ష్మిని, శ్రీ వైష్ణవి స్కూల్లో 8వ తరగతి చదువుతున్న గాదే సంజనను కళాశాల పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించింది.శ్రీ లక్ష్మీ సంజన మధ్యప్రదేశ్‌కు వెళ్లేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డ బయట అప్పు తీసుకొని వచ్చి పోటీలకు వెళ్లారు.తిరిగి ఏప్రిల్ 6న నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు మళ్లీ డబ్బు అవసరం పడడంతో ఏం చేయాలో అర్థం కాక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.



నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

సూర్యాపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర నిర్వహిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.ఆయన చేపట్టిన మహాపాదయాత్ర మంగళవారం ఉదయం నెమ్మికల్‌కు చేరుకుంది.ఈ సందర్భంగా దండుమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు.అనంతరం యాత్ర కొత్తతండా, బోరింగ్‌తండాలలో కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇక్కడి నుండ ఎంఎల్ఏగా గెలిచి మంత్రిగా వ్యవహరిస్తున్న జగదీశ్‌రెడ్డి 9 ఏండ్ల కాలంలో ఒక్కనాడైన ఇక్కడికి వచ్చాడా అని ప్రశ్నిస్తున్నామన్నారు.పేదవాడు ఆత్మ గౌరవంతో బతకాలంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అవసరమని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి తొత్తు, మంత్రి జగదీశ్‌రెడ్డి ఎన్ని డబుల్ రూమ్ ఇండ్లు ఇచ్చాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పాదయాత్ర ద్వారా యువకులు, రైతులు, మహిళల సమస్యలను ప్రత్యక్షంగా చూసి, రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.బీఆర్ఎస్, బీజేపీలతో నియోజకవర్గంలో సమస్యలు ఎక్కడికక్కడ



పేరుకుపోయాయని ఆరోపించారు.సమస్యలపరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలుముల గోపాల్‌రెడ్డి,కౌన్సిలర్ షఫీ ఉల్లా, స్వామినాయుడు, దండ అరవింద్ రెడ్డి, మైసూర్,శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కె.సైదులు, పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న అధికార పార్టీ

నవతెలంగాణ-తుంగతుర్తి

అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న అధికార పార్టీకి తగిన గుణపాఠం తప్పదని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జి దందోలు తిరుపతయ్యతో కలిసి మాట్లాడారు. ఈ మేరకు తుంగతుర్తి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇప్పుడు మళ్లీ ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఈ అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో, మంత్రితోని అంగు, ఆర్భాటాలతో ప్రకటన విడుదల చేయించుకున్నారన్నారు. తుంగతుర్తిలో బస్టాండ్‌లో సరైన వసతులు లేక కోర్టు భవనం లేక అద్దె భవనంలో కోర్టు నిర్వహిస్తూ కాలం గడపడమే వారి అభివృద్ధికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు, గానుగుబండ నాయకులూ ఎర్ర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

దేశభాషలందు తెలుగు లెస్స అని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ అన్నారు.మంగళవారం పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, శ్రీనివాస్, ఆంజనేయులు, రమాదేవి ,స్వాతి ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

నాగారం: విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని హెడ్‌కానిస్టేబుల్ వెంకయ్య అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలని అన్నారు.అపరిచిత వ్యక్తులు ఎలాంటి తినుబండారాలు ఇచ్చిన తీసుకోకూడదని సూచించారు.విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెదిగి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గురువుకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ చైతన్య, వీరన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధికల్పనే ధ్యేయం

• జనరల్ మేనేజర్ తిరుపతయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

నిరుద్యోగులకు ఉపాధికల్పనే ధ్యేయంగా ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం పనిచేస్తుందని జనరల్ మేనేజర్ జీ.తిరుపతయ్య అన్నారు.మంగళవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకం అవగాహనా సదస్సులో పారిశ్రామికవేత్త గోవిందరావు, జనరల్ మేనేజర్ తిరుపతయ్య మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఉపాధి పథకాల ద్వారా చిన్న పెద్ద పరిశ్రమలు పెట్టుకునేందుకు అవగాహన కల్పించారు.ఈ పథకాలలో అనేక వృత్తులు ఉన్నాయని అర్హులు ఇండియన్ బ్యాంకు లోన్స్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెక్కర చిన్నపరెడ్డి, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు కాశీనీడి జయ ప్రకాష్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ ఎం భరత్ రెడ్డి ,కే జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నాగులపహాడ్ జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని ప్రఖ్యాత, పురాతన శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా 18వ తారీకున జాతర ఉత్సవాలు ప్రారంభమవ్వగా ఘనంగా కొనసాగుతున్నాయి.జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి కోలాటం, కబడ్డీ పోటీలలో క్రీడాకారులు, కళాకారులు పాల్గొని ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కాగా నేడు గ్రామములోని విధుల వెంట దేవతమూర్తుల విగ్రహాలను ఊరేగింపు నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిలి లక్ష్మీశ్రీనివాస్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొండ జనకిరాములు, సంకరమద్ది శ్రవణ్ రెడ్డి, కమిటీ సభ్యులు కుర్రి శ్రీనివాస్, మీసాల సోములు, ఒగ్గు దేవయ్య రాయి రమేష్, నగేష్, ఒగ్గు సతీష్, మచ్చ బక్కయ్య, ఎదుళ్ల రాంరెడ్డి, సంకరమద్ది జగ్గారెడ్డి, గాజుల నాగరాజు, ఆడెపు మహేష్ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-అర్వపల్లి

కుటుంబ కలహాలతో ఒక వ్యక్తి పురుగుల మందు తాగి చనిపోయిన సంఘటన మండల పరిధిలోని తిమ్మాపురం చోటుచేసుకుంది ఎస్సై అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..తిమ్మాపురం గ్రామంలో గల బెడబుడిగ జంగాలకాలనీలో సుకుంది.ఆత్మకూరుఎస్ మండలం కందగట్ల గ్రామానికి చెందిన కళ్యం సౌదయ్య, తండ్రి: సోమయ్య 6 నెలల నుండి తన భార్య సైదమ్మ, పిల్లలతో కలిసి తిమ్మాపురంలో నివాసముంటున్నారు. ఈనెల 11న తన భార్య, అత్తామామలు, బామ్మర్దులు అతన్ని కొట్టారు.మరుసటి రోజు పంచాయితీలో కూడా కుల పెద్దల ముందు అతన్ని అవమానించడంతో భరించలేక ఈనెల 15న సౌదయ్య వాళ్ళ ఇంట్లోనే పురుగుల మందు తాగాడు.గమనించిన తన కుటుంబీకులు సూర్యాపేటలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయిరహిత మండలంగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ- తిరుమలగిరి

తిరుమలగిరిని గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దడానికి మండలంలోని అన్ని సామాజిక కుల సంఘాలు యువజన విద్యార్థి సంఘాలు కృషి చేయాలని మంగళవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని మాలిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సామాజికవేత్త అబ్దుల్ గఫార్ ఖాన్ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గంజాయి మూలంగా యువత భవిష్యత్ చిత్తవుతూ చెడు వ్యసనాలకు లోనవుతున్నారన్నారు. తమ భవిష్యత్‌ను అంధకారంగా మార్చుకుంటున్నారని అన్నారు. ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ మండలంలో తోపాటు మున్సిపల్ కేంద్రంలో గంజాయి నిరోధానికి తమ పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు.ఇందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, సామాజిక బాధ్యులు పి.లక్ష్మయ్య, ఫతేపురం యాదగిరి, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరు సోమన్న, కందుకూరు శ్రీను, రమేశ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, లింగయ్య, యాదవసంఘం అధ్యక్షులు వెంకన్న,గాదరబోయిన లింగయ్య, మేడబోయిన వెంకన్న, ఎండి.షకీల్, నాని, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే తపాలా సేవలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజలు పోస్టాఫీస్ రాకుండానే వారి ఇంటి వద్దనే ఆన్లైన్ ద్వారా పోస్టల్ ఖాతా కోసం నమోదు చేసుకోవచ్చని పోస్టల్ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్ అన్నారు.మంగళవారం అనంతగిరి మండలంలోని వెంకట్రాపురం పోస్టల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఈనెల 20వ తారీకు నుండి 24 వరకు తపాలా శాఖ వారి దేశవ్యాప్తంగా పొదుపు ఖాతాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఈ వారోత్సవాలలో భాగంగా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా వివిధ రకాల కొత్త ఖాతాలు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు .గత ఒకటిన్నర శతాబ్దంగా ప్రజాసేవలో నిమగ్నమైన తపాలా శాఖ వివిధ రకాల స్కీములతో ప్రజలతో కొనసాగిస్తున్న సంబంధాలు తోడుగా వారికి మరింత చేరిపోయేలా తపాలా శాఖకు చెందిన వివిధ పథకాలను ఆన్లైన్లో నమోదు చేసుకుని వేసులుబాటును కల్పించామని ఆయన తెలిపారు. పోస్ట్ ఇన్ఫో అప్లికేషన్ గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని వివరాలను నమోదు చేసుకుంటే వారి వివరాల ప్రకారం ఖాతా తెరిచి పాస్‌బుక్‌ను వారి ఇంటి వద్దనే అందజేస్తామని తెలిపారు.ఇందుకు అదనపు రుసుం కూడా తీసుకోమని తెలిపారు.ఇప్పటికే ఖాతా ఉన్నవారు ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆన్లైన్లో రికరింగ్ డిపాజిట్,టైం డిపాజిట్ ,పిపిఎస్ ఖాతాలో చేసుకొనే సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు.తమ ఖాతా సమాచారాన్ని ఈ పాస్ బుక్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు .మరింత సమాచారం కోసం 18002666868 సంప్రదించాలనితెలిపారు.

విద్యార్థులకు అండగా లయన్స్ క్లబ్

నవతెలంగాణ-తిరుమలగిరి

విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం అని ఆ క్లబ్ మండల అధ్యక్షులు రామచంద్రయ్యగౌడ్ అన్నారు.వరంగల్ జిల్లాలోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ఆవరణంలో జరిగిన లయన్స్ క్లబ్, మార్గం ప్రేమలత మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించి , గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను మంగళవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్యగౌడ్ క్విజ్ పోటీలలో 18 టీంలు పాల్గొనగా తిరుమలగిరి మొండ్రాయి లయన్స్ క్లబ్ రెండవ,నాలుగవ బహుమతులను గెలుచుకోవడం జరిగిందన్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలానికి చెందిన జెడ్పీహెచ్ఎస్ వెలిశాలకు రెండోస్థానం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు నాల్గో స్థానం సాధించడంతో వారికి నగదు బహుమతితో పాటు ప్రోత్సాహక మెమొంటోలను అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు, వైస్ గవర్నర్ ఎన్. వెంకటేశ్వర్లు, జీఏటీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కో చైర్మెన్ రమాదేవి, లయన్స్ క్లబ్ తిరుమలగిరి మొండ్రాయి కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్ కుమార్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్, నగేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

'ట్రినిటీ'లో అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్



మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం ఎస్.ఎం.రెడ్డి గార్డెన్స్ లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకర్షించాయి.ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ కేవీ.రావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధానకార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పవన్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్ పై దాడి చేసిన అధికార పార్టీ గూండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.పవన్‌కు ఏం జరిగినా స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కరే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్‌సే హాథ్ యాత్రకు, కాంగ్రెస్‌కు పెరిగిన ఆదరణ చూసి ఓర్వలేకనే అధికార పార్టీ ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ-నలగొండ రూరల్

2023సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆర్‌టీఐ యాక్ట్ అవగాహన కోసం మంగళవారం కర పత్రాన్ని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాశ్ ,ఆ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ శ్రీ బొమ్మరబోయిన కేశవులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో ,కేంద్రపాలిత ప్రాంతాల్లో సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేసి విద్యా వైద్యం ప్రజలకు ఉచితంగా ప్రభుత్వాలు అందించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆర్‌టిఐ మాజీ చీఫ్ కమిషనర్ డాక్టర్ శ్రీ వర్రె వెంకటేశ్వర్లు , జాతీయ అపెక్స్ కమిటీ కన్వీనర్ శ్రీ వైద్యం వెంకటేశ్వర్లు, జాతీయ కోఆర్డినేటర్‌గాదం ఉత్తరయ్య ,రాష్ట్ర కన్వీనర్ శ్రీ బండ మీది అంజయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త పుప్పాల సత్యం రంగారెడ్డి ,కన్వీనర్ యాదగిరి, హైదరాబాద్ కన్వీనర్ అమృత రావు ,వంగల అవినాష్ ,వీరస్వామి ,లలిత పాల్గొన్నారు

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 244 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 244 మంది విద్యార్థులు గెర్హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుండి 12 వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలో జనరల్ విద్యార్థులు 84, ఒకేషనల్ విద్యార్థులు 99 మొత్తం 183 మంది విద్యార్థులు గైరుహజరవ్వగా మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలకు జనరల్ 36 మంది విద్యార్థులు ఒకేషనల్ 25 మంది విద్యార్థులు మొత్తం 61 మంది విద్యార్థులు గైరుహాజరయ్యారు.

రెహమాన్‌కు ఎంపీ కోమటిరెడ్డి ఆర్థికసాయం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని 44 వ వార్డు మాన్యంచలక లో గల గులాం రహ్మాని ఇంట్లో కరెంట్ తీగలు షార్ట్ సర్క్యూట్ వల్ల సోమవారం ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోయింది. వార్డ్ కౌన్సిలర్ తో సమాచారం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం గులాం రహ్మాని ఇంటికి వెళ్లి పరిస్తితి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సాయం కింద 75 వేల ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ ఇంతియాజ్, ఖలీల్, పయాజ్, మౌలానా అక్బర్ ఖాన్, మౌలానా హిలాల్,మౌలానా, హకీమ్, నాజ్మొద్దిన్,స్థానిక కాంగ్రెస్ నాయకులు గుమ్ముల మోహన్ రెడ్డి. కౌన్సిలర్లు సమద్,ఖలీల్,బాబా తదితరులు ఉన్నారు.



హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-నల్గొండరూరల్



హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులను వెంటనే విడుదలచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్‌చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో వుండి చదువుకుంటున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు మెస్ బిల్లులు విడుదల చేయలేదన్నారు. వసతి గృహాలు నడుపుతున్న హాస్టల్ హెచ్ డబ్ల్యూఓలు తమ భార్యలపై వున్న పుస్తెలతాడులు కుదువపెట్టి అప్పుతెచ్చి వండిపెట్టి అప్పుల పాలై అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి బిల్లులను విడుదలచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మౌనిక అంజలి భాగ్యలక్ష్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని బొల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వతరగతి చదువుతున్న విద్యార్థులకు డిజిపి ఆఫీస్ నందు డిఎస్పీగా పని చేస్తున్న వంశీ మోహన్ రెడ్డి అతని బృందంతో విద్యార్థులకు పరీక్షకు అవసరమైన పరీక్షాప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్, స్నాక్స్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పోలగొని వెంకన్న పాల్గొన్నారు.

పరీక్షల మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

2015-2016 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఏప్రిల్ లో జరగబోయే 10 వ తరగతి పరీక్షలకు విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు ,పెన్నులు ,స్కెల్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు చాలా మంది ఇలాంటి చేయూత ను అందించినందుకు వాళ్ళని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, పూర్వ విద్యార్థులు జోగు శ్రీకాంత్ ,రుద్రవరం వంశీ, పాల నవీన్ ,తొర్పునూరి సాయి, దండు చంద్రశేఖర్ ,%వావీజ% సభ్యురాలు మేడి రాణి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-దేవరకొండ

దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం మండలం కమలాపురం గ్రామంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ,ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు మండలఅధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, కేసాని లింగారెడ్డి ,రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్‌గౌడ్, వడ్త్యా దేవేందర్‌నాయక్, ముచ్చర్ల ఏడుకొండలు, పున్న వెంకటేశ్వర్లు,టీవీఎన్‌రెడ్డి,ఆర్.ముత్యపురావు, యాదగిరి, సర్పంచులు రేపాని ఇద్దయ్య, రవీందర్‌రెడ్డి,లక్ష్మయ్య, జైహింద్‌రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ, నారియనాయక్, వెంకట్ రెడ్డి, పార్వతయ్య, మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

అవధానం విశిష్టతపై ఉపన్యాస కార్యక్రమం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో అవధానం విశిష్టత అను అంశంపై విస్తృత ఉపన్యాస కార్యక్రమాన్నిమంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఘనశ్యామ్ మాట్లాడుతూ మాతృభాష తల్లి వంటిదని అటువంటి మాతృభాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. మాతృభాషా మాధ్యమంలో విద్యాబోధన కొనసాగితే విద్యార్థులకు మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని, ప్రతి ఒక్కరు మాతృభాష కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన శతావధాని ఐతగోని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అవధానం ఒక విశిష్టమైన ప్రక్రియగా మాత్రమే కాకుండా ఒక సాహిత్య క్రీడగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ ప్రతిభాష గొప్పదేనని, ఎవరి భాషను వారు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక భాష కనుమరుగైపోతే భాషతో పాటు జాతి సంస్కృతి కూడా కనుమరుగైపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ శాఖ అధ్యక్షులు డాక్టర్ సీతారాం రాథోడ్, డాక్టర్ ఎన్. దీపిక,ఎన్.లవేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్, జి. గోవర్ధనగిరి,ఎం. లింగ స్వామి,బి.రమ్య, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక రైలు కిందపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నల్లగొండ

అప్పుల బాధ తాళలేక వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నల్లగొండ పట్టణంలో చోటుచేసుకుంది. నల్గొండ రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ..నల్గొండ పట్టణంలోని మూడో వార్డు కేశరాజు పల్లికి చెందిన బొజ్జ సైదులు (35) తాపీ పని చేస్తూ జీవనం గడుపుతున్నాడు. రెండేండ్ల క్రితం కేశరాజు పల్లి లో అప్పులు చేసి సొంత నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. అతనికి పనులు దొరక్కపోవడం, రోజురోజుకు అప్పులు పెరగడంతో జీవితంపై విరక్తి చెంది మానసిక బాధతో సోమవారం రాత్రి ఇంట్లో నుండి బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున నల్లగొండ రాయిని గూడెం మధ్య రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన రైల్వే కీ మెన్ నరసింహ రైల్వే స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించారు. దీంతో రైల్వే ఎస్ హెచ్ ఓ సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య కూతురు, కుమారుడు ఉన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడండి

నవతెలంగాణ -నల్గొండ

మహిళలపై జరుగుతున్న హత్యలు హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వి.సృజన పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జాతీయ మహిళా సమాఖ్య నల్లగొండ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం విస్మరించి మహిళా చట్టాలను నిర్వీర్యం చేస్తూ మహిళలు స్వేచ్ఛగా బయట తిరగలేని పరిస్థితి ఉందని అన్నారు. మనుధర్మ శాస్త్రం ప్రకారం పరిపాల సాగిస్తున్న కేంద్రం మహిళలపై అత్యాచారాలు చేసినటువంటి నిందితులని కాపాడుతున్నారు. మహిళా సమస్యలపై గలమెత్తి పోరాడాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజలను నడ్డి విరుస్తూ సంక్షేమ పథకాలు ప్రజల హక్కు పాలకుల బిక్ష కాదు అన్నారు గ్యాస్ పెట్రోలు పెంచిన ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలన్నారు. రమా అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎం.దుర్గమ్మ ,షమీం, మాధగోని సత్తెమ్మ, కలమ్మ ,రజిత ,వల్లి, సుజాత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు జరిగేలా చూడండి

నవతెలంగాణ-నకిరేకల్

గ్రామాలలో ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు జరిగేలా చూడాలని జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోరింకలపల్లి గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో కంటిచూపు సమస్యతో బాధపడే వారి సమస్యలను తీర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, సర్పంచ్ చెట్టుపల్లి జానయ్య, నాయకులు నోముల కేశవరాజు, ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, పేర్ల కృష్ణ కాంత్, సతీష్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించకుంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి మండలం హుస్నాబాద్ సమీపంలో సర్వే నెంబర్ 107లో బస్వాపూర్ ప్రాజెక్ట్ ముంపు గ్రామమైన బి ఎన్ తిమ్మాపూర్ గ్రామానికి కేటాయించిన ప్లాట్ల స్థలాలను బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన నారాయణ రెడ్డిమాట్లాడుతూ హుస్నాబాద్ సమీపంలో బి ఎన్ తిమ్మాపురం గ్రామానికి 1,2,3,4,5 సెక్టార్ లుగా ప్లాట్లను చేసి కాలనిలను అభివృద్ధి చెయ్యకుండా, లాటరీ పద్ధతిలో ప్లాట్లను కేటాయించి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుండని అన్నారు. మౌలిక సదుపాయాలు ఉండి ప్రాజెక్ట్ ముంపు వల్ల వచ్చిన గ్రామస్థులకు డ్రైనేజీ లు, రోడ్లు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పించకుండా ప్లాట్లను కేటాయించి ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు , మౌలిక సదుపాయాలు కల్పించకుంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించైనా గ్రామస్థులకు న్యాయం జరిగేవరకు పోరాడుతామని హెచ్చరించారు.

ప్రపంచ పద్మశాలీ సదస్సుకు ఇడం శ్రీనివాస్

నవతెలంగాణ- రామన్నపేట



దుబాయ్ లో ఈనెల 25, 26 లలో నిర్వహించనున్న ప్రపంచ పద్మశాలీ సదస్సులో రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ చేనేత పారిశ్రామికవేత్త, అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇడం శ్రీనివాస్ గౌరవ అతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో శ్రీనివాస్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్తర అమెరికా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రప్రథమంగా నిర్వహిస్తున్న ఈ ప్రపంచ సదస్సుకు 12 దేశాల నుంచి 200 మంది పద్మశాలి ప్రతినిధులు పాల్గొననున్న ఈ సదస్సులో పద్మశాలీల భవిష్యత్ కార్యచరణ, చేనేత పరిశ్రమ అభివృద్ధిపై సమగ్రంగా చర్చించనున్నారు. ఒక పద్మశాలినిగా నేను పద్మశాలీలకు, చేనేత వృత్తిదారులకు, కార్మికులకు చేస్తున్న సేవల నేపథ్యంలో ఈ సమావేశంలో పాల్గొంటుండడం ఆనందంగా ఉందన్నారు.

పూడ్చిన శవాన్ని వెలికి తీసి శవ పంచనామా

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

పూడ్చిన శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించిన సంఘటన మండలంలోని మేడారం గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. గుడిపల్లి ఎస్సై ఏ రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేడారం గ్రామానికి చెందిన మానుపాటి వెంకులు కుమారుడు మానుపాటి ఆంజనేయులు(45) కుటుంబం కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.అతని కులవృత్తిలో భాగంగా గుట్టల ప్రదేశాలలో తిరిగి అడవి జీవరాసులను వేటాడి పట్టుకొననే క్రమంలో ఈనెల 19వ తేదీన పెద్దగట్టు గ్రామపంచాయతీ పరిధిలో గల ఎల్లపురం గ్రామం శివారులో గుండాల గోవిందు అనే రైతు బత్తాయి తోటలో వ్యవసాయ బోరుబావికి లాగిన విద్యుత్ వైరు ప్రమాదవశాత్తు కాళ్లకు తగిలి విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే చనిపోయాడు. కుటుంబ సభ్యులు దుఃఖంలో మృతదేహాన్ని తీసుకువచ్చి అంత్యక్రియలు పూర్తి చేశారు.ఈ విషయం తెలుసుకున్న తన కుమారుడు మానుపాటి అనిల్ ప్రభుత్వ పరంగా అందవలసిన సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంగళవారం సాయంత్రం తహసిల్దార్ ఏ ఆంజనేయులు సమక్షంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శవపాంజీనామా నిర్వహించారు.

సుశృతగ్రామీణ వైద్యుల సమావేశం

నవతెలంగాణ - భువనగిరి

సుశృతగ్రామీణ వైద్య సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం పట్టణకేంద్రంలో నిర్వహించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హనుమంతరావు విచ్చేసి ఆర్ఎంపి పిఎంపి సమస్యలపై చర్చించారు. గతంలో ప్రభుత్వము ఇచ్చిన 428 జీవో ప్రకారం తక్షణమే గుర్తింపు ఇవ్వాలని బస్తీ దావఖానలో ఆర్ఎంపి లకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు చెన్న కిష్టయ్య ఆర్గనైజ్ సెక్రెటరీ శంకర్ సుధాకర్, నరసింహ, మురళి, విశ్వనాథం పాల్గొన్నారు.

మల్లన్న గుట్టపై ఎమ్మెల్యే చిరుమర్తి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -రామన్నపేట



మండలంలోని నిధాన్ పల్లి గ్రామంలో మల్లన్న గుట్టపై ఉన్న శ్రీ భమరాంబ సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున నిర్వహించిన అగ్నిగుండాలు కార్యక్రమంలో పాల్గొని అగ్నిగుండాలని తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, దేవాలయం ముందు కళ్యాణ మండపం చుట్టూ సిసి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కొండ మల్లెయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పిఎసిఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షంరెడ్డి, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్, మార్కెట్ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

నవతెలంగాణ -చండూర్

ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్ అన్నారు. మంగళ వారం మండలంలోని చామలపల్లి,బంగారిగడ్డ,గట్టుప్పల్ ,చండూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,కస్తూర్బా బాలికల విద్యాలయంలో చదివే పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్ కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో రూపొందించిన 'స్టడీ మెటీరియల్'ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండషన్ పనిచేస్తుందని తెలిపారు.కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రములోని కొన్ని వందల ప్రభుత్వ పాఠశాలల ను మరమ్మత్తులు చేసి,మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న, కంచర్ల రామకృష్ణ ,శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి,వీరమళ్ల కార్తిక్ గౌడ్ ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

బృహత్ పల్లె ప్రకృతి వనాలకు భూములను గుర్తించాలి

- గ్రామ పంచాయతీలను పర్యవేక్షణ చేయాలి
- అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు లక్ష్యం మేరకు మిగిలిన వాటికి వచ్చే వారం లోగా భూములు గుర్తించాలని, గ్రౌండింగ్ చేసిన బృహత్ పల్లె ప్రకృతి వనాలను పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, అదనపు ప్రోగ్రాం అధికారులతో అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, సోషల్ ఆడిట్ రికవరీస్, తెలంగాణ క్రీడా ప్రాంగణం లు ఏర్పాటు, తెలంగాణకు హరితహారం , బృహత్ పల్లె ప్రకృతి వనాల పనులు, సి.సి.రోడ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మండలంలోని అన్ని గ్రామపం చాయితీలను ఎంపీడీవో, ఎంపీ ఓ, ఏపీవో, ఈసీ లు లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, ఇతర ఇ.జి.యస్. పనుల పర్యవేక్షణ నిమిత్తం నాలుగు భాగాలుగా కేటాయించుకొని పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటలలోపు గ్రామపంచాయితీల లో పర్యటించి ఆ గ్రామంలో కూలీలతో సమావేశం నిర్వహించి పనికి వచ్చేలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో 844 గ్రామపంచాయితీలలో ఈ -మస్టర్ జనరేట్ చేసి ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని, ప్రతి గ్రామపం చాయితీకి 50 మందికి తక్కువ కాకుండా కూలీలు పనికి హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో పరిపాలన అనుమతి పొందిన అన్ని సి.సి.రోడ్లు వెంటనే గ్రౌండింగ్ చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.మన ఊరు మన బడి ప్రోగ్రాంలో ఇ.జి.యస్. కు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.అన్ని గ్రామ పంచాయతీ ఆవాసాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలకు భూములు గుర్తించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణంలకు భూములు లభించిన చోట పనులు వెంటనే 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.తెలంగాణ క్రీడా ప్రాంగణల కు పరికరాలు నిర్దేశించిన రేట్లకే కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో అన్ని నర్సరీలో 100 శాతం జర్మినేషన్ వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.నర్సరీలలో మొక్కలు ఏపుగా పెరగటానికి జీవామృతం తయారు చేసి మొక్కలకు పిచికారీ చేయాలని ఆదేశించారు.అన్ని నర్సరీలలో విజిటింగ్, స్టాక్, డిస్బర్స్ మెంట్ రిజిష్టర్ లు అందుబాటులో ఉంచాలని ఆదేశించినారు. నర్సరీలలో వనసేవకులు అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్ వసూలు చేసి ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని, వసూలు చేసిన టాక్స్ లైబ్రరీ సెస్ 8 శాతం జమ చేయాలన్నారు.ప్రతి మండలములో మిగిలిన ఆధార్ సీడింగ్, ఆధార్ ఆథెంటికేషన్ వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి విష్ణు వర్ధన్,తదితరులు పాల్గొన్నారు.



ఆశావాహులు సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి మండలం ఎల్లా రెడ్డి గూడ గ్రామం లో రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ ఓపెన్ లో మిగిలిన 133 ఓపెన్ ప్లాట్లు, 252పాక్షిక నిర్మాణ గృహాలకు మార్చి 16,17,18 తేదీలలో నాల్గవ విడత భౌతిక వేలం నిర్వహించనున్నట్టు ఆశావాహులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు కోరారు ఆర్డిఓ జై చంద్రారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడి, మండల ప్రత్యేక అధికారి వెంకయ్య తోమంగళ వారం పెద్ద సంఖ్య లో రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ ను ఔత్సాహికులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భౌతిక వేలం లో పాల్గొనే వారు రూ. 10 వేలు ఈఎండీ జిల్లా కలెక్టర్ పేరున చెల్లించాలని తెలిపారు. వివరాలకు ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ షఫీ ని 9154339209 లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

టాక్సీ డ్రైవర్ల చేయూత

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన నోముల ఉపేందర్ టాక్సీ డ్రైవర్ గా పనిచేస్తూ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆయన కుటుంబానికి తోటి టాక్సీ డ్రైవర్లు, ఓనర్లు మంగళవారం ఉపేందర్ కుటుంబ సభ్యులకు రూ. 88వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఉపేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

జెడ్పీ నాల్గవ స్థాయి సంఘం సమావేశం

నవతెలంగాణ - భువనగిరి

జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నాల్గవ(విద్య ,వైద్యం),రెండవ(గ్రామీణ అభివృద్ధి) స్థాయి సంఘం సమావేశం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి సి.హెచ్. కృష్ణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు జెడ్పీటీసీ కుడుదుల నగేష్ , ఆత్మకూర్ జెడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా , అడ్డగూడూరు జెడ్పీటీసీ జ్యోతి శ్రీరాములు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ -నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని బాబన్ సాహెబ్ గూడెంకు చెందిన గద్దపాటి దయాకర్ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆయన మృత దేహాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , చింతల శ్రీనివాస్ , వంటెపాక నాగయ్య , ముత్తయ్య , మిలటరీ ముత్తయ్య , చెనగోని రాజశేఖర్ గౌడ్ , నల్గొండ మహేష్ , పందిరి సతీష్ ఉన్నారు.

మాతృ భాషకు మించిన భాష లేదు

నవతెలంగాణ -రామన్నపేట

సమకాలీన అవసరాలకు మనిషి బహుభాషి కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికి మధురమైన మాతృభాషలో చేసేవ్యక్తీకరణకు మించింది లేదని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని తెలుగు - ఇంగ్లీషు భాషావిభాగాలు సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష ఎంతో మధురంగా ఉంటుందని, ప్రపంచంలో వలసవాదుల భాషలు స్థానిక భాషల పట్ల ప్రమాదపూరితంగా మారాయన్నారు.ఈ కార్యక్రమానికి ముందు విశ్వకవి రవీంద్రుడు, జాతీయకవి సినారె చిత్రపటాలకు పూలమాలలు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గ హక్కుల కోసం కృషి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మోడీ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక హక్కుల సాధన కోసం కృషి చేద్దామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం టీఎన్జీవో భవనం ఆవరణలో ఆ యూనియన్ జిల్లా రెండవ మహాసభలు నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించి, అమరవీరులకు మౌనం పాటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న హిందూ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కులను హరించి వేస్తున్న లేబర్ కోడలు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. దేశంలో 49 లక్షల మంది కార్మికులు ఉన్నారని, అందులో 46 లక్షల మంది అసంఘటితరంగా కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబి స్తుందని ఆరోపించారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 36 ప్రకారం కార్మికులకు చెందాల్సినటువంటి ప్రతిఫలాలు ఏ ఒక్కటి అందడం లేదన్నారు. జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజ్, న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, టంగుటూరు గ్రామ సర్పంచ్ సమరసింహారెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగించారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి సభ ప్రారంభించారు. కళ్ల చంద్రయ్య, పంజాల మురళి, జెట్టి లక్ష్మణ్ సభా అధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా గడ్డం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ధారాభాస్కర్,ఉపాధ్యక్షులుగా కల్లపు చంద్రయ్య ,జెట్టి లక్ష్మణ్, సహాయ కార్యదర్శులు ఎలగందుల సిద్దులు, పంజాల మురళి , కోశాధికారిగా ఇక్కిరి బీరయ్య, సభ్యులుగా నీలా అర్జున్, బుష శ్రీశైలం, ఇక్కడి సిద్దులు, నమిల జాంగిర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మందడి అమరేందర్ రెడ్డి ,గుండె బాలనర్సయ్య, కళ్లెపు నరసింహులు, రాజు ,వంగపల్లి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి కుంట చెరువును పరిరక్షించాలని రాస్తారోకో

నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని మర్రూరు గ్రామంలో గల కుమ్మరి కుంట చెరువును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు నకిరేకల్ తిప్పర్తి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 2017లో అప్పటి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ రెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామంలోని కుమ్మరి కుంటలో మిషన్ కాకతీయ పనులు నిర్వహించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రూరు గ్రామస్తులు పాల్గొన్నారు.